ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 13 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 146 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సాగర్‌కు మళ్లీ పెరిగిన వరద

### 18 గేట్లు ఎత్తి నీటి విడుదల



# కొరియాలో సీఎం రేవంత్ బృందం పర్యటన

### ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ సంస్థతో చర్చలు
### మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత

సియోల్,ఆగస్ట్12: దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంట్లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు సహా అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సదుపాయం ఉండేలా ప్రణాళికలు రచిస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని విస్తరించాలని హ్యుందాయ్ తెలిపింది. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హ్యుందాయ్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి బృందానికి తెలిపారు. హ్యుందాయ్





# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

### మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
### ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
### విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన ధర్మాసనం



న్యూఢిల్లీ,ఆగస్ట్12: సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన

## దక్షిణ భారత దేశంలోనే

# పెద్ద బౌద్ధ స్థూపం

-భక్త రామదాసు జన్మస్థలం, పాలేరు రిజర్వాయర్
-మూడింటినీ పర్యాటక కేంద్రాలుగా మారుస్తం
-డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం
-నేలకొండపల్లిలో మంత్రులు పొంగులేటి, జూపల్లితో కలిసి పర్యటన

**ఖమ్మం,ఆగస్ట్12(అక్షరం న్యూస్):** నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపం ఒకటో శతాబ్దం నాటిదని, 8 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ స్థూపం దక్షిణ భారత దేశంలోనే పెద్దదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి బౌద్ధస్థూపాన్ని సందర్శించారు.



# గొలుసుకుట్టు చెరువులకు రక్షణ

### నాలాల ఆక్రమణల తొలగింపు
### చెరువు అడుగుల్లో భూములు కొనొద్దు
### హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక



**హైదరాబాద్,ఆగస్ట్12 (అక్షరం న్యూస్)**

గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని, అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. సోమవారం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని, పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామని, పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలు సహకరిస్తున్నామని, బస్తీ వాసుల మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలని, నందగిరి హిల్స్ సొసైటీతో మాకు ఎలాంటి ఒప్పందం లేదని, చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని, ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాలు చూస్తారని, బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హెచ్చరించారు. అక్రమంగా అనుమతులు ఇచ్చే అధికారులపై విచారణ చేసి ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కిపైగా ఉన్నాయని, హైడ్రా చెరువలను ప్రధానంగా తీసుకుందని,

## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట

# ముస్తాబు

### ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి
### 15న తొలిసారి జెండా ఎగురవేయనున్న సిఎం రేవంత్



## కోల్‌కతా హత్యాచార ఘటనపై

# దేశవ్యాప్త ఆందోళన

### ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న ప్రజలు
### నిందితుడిలో ఏ కోశాన కానరాని పశ్చాత్తాపం
### ఉరితీసుకున్నా ఫర్వాలేదంటూ తలబిరుసు సమాధానం

**కోల్‌కతా,ఆగస్ట్12:**

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేస్తోంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి.



# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

### స్మితా సబర్వాల్‌పై చర్యలు కోరుతూ పిల్



# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుఫున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది.

ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

# కొరియాలో సీఎం రేవంత్ బృందం పర్యటన



మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్ఎంఐఈ వంటి అత్యుత్తమ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు.పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం కొరియాకు చేరుకొని అక్కడ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. కొరియా పర్యటనలో భాగంగా బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. యంగాన్ కార్పొరేషన్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. సీఎం పిలుపునకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. అంతకముందు కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన ఎల్.ఎస్.గ్రూపు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ప్రఖ్యాత ఎల్‌జీ గ్రూపు వ్యవస్థాపకులైన ఎల్.ఎస్. గ్రూపు కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడంపై సీఎం హర్షం తెలిపారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు ఎల్ఎస్ గ్రూపు ఆసక్తి కనబరుస్తోంది.

సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్న ఆయన.. వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు.. ఇందులో భాగంగా ఆయన ఎల్ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమ సమాఖ్యతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కొరియా పెట్టుబడులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో సీఎం జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశాల ఫలితంగా.. 19 కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో రూ.31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

# కోల్‌కతా హత్యాచార ఘటనపై దేశవ్యాప్త ఆందోళన

మరోవైపు ఈ కేసులో సంచలన విషయాలను పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడి గురించి పోలీసులు వివరాలు తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో నిందితుడు వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన అనంతరం తాను ఉండే ప్రాంతానికి తిరిగొచ్చి హాయిగా నిద్రపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఉదయం సాక్ష్యాలను చెరిపివేయడానికి తన దుస్తులపై ఉన్న రక్తపు మరకలను తుడిచి పెట్టేందుకు ఉతుక్కున్నాడని చెప్పారు. అయితే.. అతడి బూట్లపై ఉన్న రక్తపు మరకల ఆధారంగా నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. పౌర వాలంటీర్ అయిన నిందితుడికి ఈ ఆస్పత్రితో ఎలాంటి సంబంధం లేదని.. అప్పుడప్పుడు ఇక్కడికి వస్తాడని విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం సిటీ పోలీసు కమిషనర్ వినీత్ గోయల్ మెడికల్ కళాశాలను రెండో రోజు పరిశీలించారు. నిరసనకు దిగిన వైద్యులతో సమావేశమయ్యారు. విచారణ పారదర్శకంగా జరుగుతోందని.. ఈ కేసులో ఎలాంటి వదంతులను వ్యాపింపజేయవద్దని కోరారు. ఈ కేసులో ఇంకెవరి ప్రమేయమైనా ఉందా..? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఇప్పటి వరకూ అలాంటి ఆధారాలు లభించలేదని.. బాధితురాలి తుది పోస్టుమార్టమ్ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ దర్యాప్తులో లభించిన ఆధారాలతో నివేదికను పోల్చి చూడాల్సి ఉంటుందని వెల్లడించారు. ప్రాథమిక పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం.. బాధితురాలి కళ్లు, నోరు, అంతర్గత అవయవాల నుంచి రక్తస్రావం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర భాగాల్లో కూడా గాయాలు ఉన్నట్లు తేలింది. అయితే.. వైద్యురాలిని మొదట హత్య చేసి.. ఆ తర్వాత నిందితుడు అత్యాచారానికి పాల్పడి ఉంటాడని మరో పోలీసు అధికారి వెల్లడించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకూ పనిచేసిన సిబ్బందిని విచారించినట్లు.. సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేపట్టినట్లు వివరించారు. నిరసనకు దిగిన జూనియర్ డాక్టర్లతో చర్చలు చేపట్టామని.. వారి డిమాండ్ మేరకు ఓ పోలీస్ అధికారిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ వెల్లడించారు. ఈ కేసు విషయంలో పోలీసులు ఎలాంటి విషయాలను దాచడం లేదని తెలిపారు. మరోవైపు జూనియర్ వైద్యులు తమ డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకూ నిరసనను కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

నిందితుడు సంజయ్ రాయ్ దర్యాప్తు సమయంలో ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోగా.. తనను ఉరి తీయాలనుకుంటే తీసుకోవాలంటూ.. ఎదురుచెప్పినట్లు పోలీసులు చెబుతున్నారు. అతడి ఫోన్ నిండా అశ్లీల వీడియోలు ఉన్నట్లు తెలుస్తోంది. అతడికి ఇప్పటికే నాలుగు పెళ్లిళ్లు జరిగినట్లు సమాచారం. ఈ ఘటన చోటుచేసుకునే ముందు మృతురాలి గురించి పలు విషయాలను తోటి సిబ్బంది తెలిపారు. గురువారం రాత్రి విధుల్లోకి వచ్చిన ఆమె.. ఒలింపిక్స్ పోటీలను వీక్షించినట్లు చెప్పారు. ఈ ఘటన చోటుచేసుకోవడానికి కొన్ని గంటల ముందు నీరజ్ చోప్రా జావెలిన్ త్రో ÷నైల్‌ను ఆమె వీక్షించినట్లు తెలిపారు. తన తోటి సిబ్బందితో కలిసి డిన్నర్ చేసి.. ఆ తర్వాత తల్లికి ఫోన్ చేసి మాట్లాడినట్లు వివరించారు. ఆ తర్వాత ఆమె సెమినార్ హాల్‌లో చదువుకునేందుకు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ కేసు రాజకీయ రంగు పులుము కోవడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఆదివారం లోగా కోల్‌కతా పోలీసులు కేసును పరిష్కరించలేకపోతే.. దీన్ని సీబీఐకి అప్పగిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్న వేళ దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా ఆరోపణలు

## ఆదానీ గ్రూప్ స్టక్స్‌కు భారీ కుదుపులు

న్యూఢిల్లీ,ఆగస్ట్12: అమెరికా షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా ఆరోపణలు మరోసారి అదానీ గ్రూప్‌స్టాక్స్‌ను కుదిపేశాయి. ఈసారి అదానీ గ్రూప్ సంస్థలను నేరుగా లక్ష్యంగా చేసుకోనప్పటికీ.. గతంలో చేసిన ఆరోపణలకు కొనసాగింపుగా ఈసారి సెబీ చీఫ్‌ను ఈ వ్యవహారంలోకి లాగడం గమనార్హం. దీంతో అదానీ గ్రూప్ స్టాక్స్‌పై మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో ఆ గ్రూప్ కంపెనీల షేర్లన్నీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఈ ఉదయం బీఎస్ఈలో ఏకంగా 17 శాతం మేర నష్టపోయింది. అదానీ టోటల్ గ్యాస్ 13.39 శాతం, ఎన్డీటీవీ 11 శాతం, అదానీ పవర్ 10.94 శాతం చొప్పున నష్టపోయాయి. అదానీ గ్రీన్ ఎననర్జీ 6.96 శాతం, అదానీ విల్మర్ 6.49 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 5.43 శాతం, అదానీ పోర్ట్స్ 4.95 శాతం, అంబుజా సిమెంట్స్ 2.53 శాతం, ఏసీసీ 2.42 శాతం చొప్పున నష్టపోయాయి. అయితే, తర్వాత కాస్త కోలుకున్నాయి. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ నియంత్రణలోని కొన్ని బెర్ముడా, మారిషస్ ఫండ్‌లలో సెబీ చీఫ్ మాధబి పురి, ఆమె భర్త ధావల్ బచ్‌లు 2015లో పెట్టుబడులు పెట్టారు. ఈ దంపతుల వాటాల నికర విలువ 10 మిలియన్ డాలర్ల (సుమారు రూ.83 కోట్ల) వరకు ఉండొచ్చని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. 2017లో సెబీ పూర్తికాలపు సభ్యురాలిగా మాధబి నియమితులయ్యారు. 2022 మార్చిలో సెబీ ఛైర్‌పర్సన్‌గా పదోన్నతి పొందారు. తమకు వాటాలున్న విదేశీ సంస్థలు కనుకే, అదానీ గ్రూప్‌పై సెబీ విచారణ తూతూమంత్రంగా జరిగేలా చేశారన్నది హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణ. దీన్ని సెబీ చీఫ్‌తో పాటు అదానీ గ్రూప్ కూడా ఖండించింది. అయితే తమ ఆరోపణలను ఖండిస్తూ సెబీ చీఫ్ మాధబి బచ్ చేసిన ప్రకటన మరిన్ని సంక్లిష్ట ప్రశ్నలు లేవనెత్తుతోందని అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ పేర్కొంది. సెబీ చీఫ్ స్పందనపై ఆ సంస్థ ఆదివారం రాత్రి మరోసారి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించింది. మాధబి స్పందనలో ఆమెకు బెర్ముడా/మారిషస్ ఫండ్లు ఉన్నాయన్న విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయని పేర్కొంది. దీంతోపాటు ఆ ఫండ్స్‌ను ఆమె భర్త ధావల్ చిన్ననాటి మిత్రుడు నడుపుతున్న విషయం కూడా తేలిందని పేర్కొంది. ప్రస్తుతం అతడు అదానీ గ్రూపులో డైరెక్టర్‌గా చేస్తున్నారని వెల్లడించింది. అదానీ విషయంలో దర్యాప్తు చేసే బాధ్యతను సెబీకి అప్పగించారు. వాటిల్లో బచ్ వ్యక్తిగత పెట్టబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయని వెల్లడించింది. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుందని ఆరోపించింది. సెబీలో నియామకంతో ఆమె 2017లో స్థాపించిన కంపెనీలు నిద్రాణమైపోయాయని పేర్కొంది. 2019లో ఆమె భర్త సదరు సంస్థల బాధ్యతను స్వీకరించారని వెల్లడించింది. ఆ కంపెనీ ఇప్పటికీ మాధబి సొంత కంపెనీగా పేర్కొంది. కన్‌స్టలెంగ్ రెవెన్యూను అది సంపాదిస్తోందని తెలిపింది. సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువలు కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని హిండెన్‌బర్గ్ తాజాగా ఆరోపించింది. అదానీకి చెందిన మారిషస్, ఆఫ్‌షోర్ షెల్ సంస్థల వివరాలను తెలుసుకోవడంలో సెబీ ఆసక్తి చూపకపోవడం తమను ఆశ్చర్యపరిచిందని పేర్కొంది.ఈ ఆరోపణలను సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ తోసిపుచ్చారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఖండిస్తూ మాధబి, ఆమె భర్త ధావల్ బచ్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలు ఆధారరహితమని, ఎటువంటి నిజాలు లేవన్నారు. 'మా జీవితం, ఆర్థిక అంశాలు తెరిచిన పుస్తకం. అదానీ గ్రూప్‌పై సెబీ విచారణ జరిపాక, హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇందుకు ప్రతిస్పందనగా మా వ్యక్తిత్వ హననానికి ఆ సంస్థ పాల్పడటం చాలా దురదృష్టకరం' అని అన్నారు. మరోవైపు హిండెన్‌బర్గ్ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపారేశారు. బచ్‌తో ఎటువంటి వాణిజ్య సంబంధాలు తమకు లేవని అదానీ గ్రూప్ స్పష్టంచేసింది.




## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట
# ముస్తాబు

హైదరాబాద్,ఆగస్ట్12 (అక్షరం న్యూస్)

రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు.

అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

## దక్షిణ భారత దేశంలోనే
# పెద్ద బౌద్ధ స్థూపం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ బుద్ధిస్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. అండర్ గ్రౌండ్లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయన్నారు. బౌద్ధ స్థూపాన్ని ఇండియాలనే ది బెస్ట్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అభివృద్ధి కి కావలసిన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. నేలకొండ పల్లికి మరో ప్రత్యేకత ఉందని, భక్తరామదాసు జన్మస్థలమని దానిని మరింత అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్ కూడా ప్రత్యేకత అని ఈ మూడింటిని అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను విశేషంగా ఆకర్షించవచ్చన్నారు. తమ ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి పర్యటకులను నేలకొండపల్లి ఆకర్షిస్తోందని, ఇంకా ఎక్కువ మంది ఈ కేంద్రాలను సందర్శించేలా వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

హైదరాబాద్,ఆగస్ట్12 (అక్షరం న్యూస్)

దివ్యాంగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ ఐఏఎస్ స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిల్ దాఖలైంది. సామాజికవేత్త వసుంధర పిటిషన్ దాఖలు చేశారు. స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని యూపీఎస్సీ చైర్మన్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. అయితే.. ఈ సందర్భంగా కోర్టు కొన్ని కీలక ప్రశ్నలు సంధించింది. పిటిషనర్‌కు ఉన్న అర్హతను హైకోర్టు ప్రశ్నించింది. పిటిషనర్ ఒక వికలాంగులారని అడ్వకేట్ తెలిపారు. పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. దివ్యాంగులు ఐఏఎస్‌లుగా పని చేయలేరంటూ అవమానించేలా సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సబర్వాల్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని సీఎస్ బీ ఐఏఎస్ అకాడమీ చీఫ్, మాజీ ఐఏఎస్ మల్లవరపు బాలలత ఇటీవల డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఇలాంటి పోస్టు పెట్టడం దారుణమని, ఆమెపై సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమా లేక ప్రభుత్వ అభిప్రాయాలా అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు తీర్పులను కూడా ఆమె వ్యతిరేకిస్తున్నారా? అన్నది చెప్పాలన్నారు. దివ్యాంగులు ఎక్కువ సేపు పని చేయలేరంటూ వారి సామర్థ్యాన్ని నిర్ణయించడానికి స్మితకు ఏం అధికారం ఉందని ప్రశ్నించారు. ఏ అంశాల ప్రాతిపదికగా ఆమె ఈ నిర్ణయానికి వచ్చిందో చెప్పాలన్నారు.'స్మితా సబర్వాల్‌కు, నాకు సివిల్స్ ఎగ్జామ్ పెట్టండి. ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో చూద్దాం' అని బాలలత ఓపెన్ చాలెంజ్ చేశారు. 'సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే తొలి ఉద్యోగం ఒక దివ్యాంగురాలికి ఇచ్చారు. ఆమె సామర్థ్యాన్ని చూసి ఇచ్చారా లేదంటే ఊరికే ఇచ్చారా అన్నది సీఎం స్పందించి తెలియజేయాల్సిన అవసరం ఉన్నది' అని ఆమె కోరారు.

# సాగర్‌కు మళ్లీ పెరిగిన వరద

నల్లగొండ,ఆగస్ట్12: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. దీంతో 18 గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1.87 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, అంతే మొత్తాన్ని విడుదల చేస్తున్నారు. ఇందులో క్రస్ట్ గేట్ల ద్వారా 1.43 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్తుండగా, ఎడమ కాలువకు 8,541 క్యూసెక్కులు, కుడికాలువకు 3937 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా 29,273 క్యూసెక్కుల వదులుతున్నారు. కాగా, నాగార్జునసాగర్ పూర్తి నీటిమట్టం 590 అడుగులకుగాను ప్రస్తుతం 588.80 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా గరిష్ఠ నీటినిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 305.46 టీఎంసీలులు ఉన్నాయి. ÷ాగార్జునసాగర్ డ్యామ్ పైనుంచి క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి ఏర్పాటు చేసిన గేటు తాళాన్ని ఆంధ్రా అధికారులు ధ్వంసం చేశారు. క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి అనువుగా కొన్నేండ్ల క్రితం వాక్‌వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. దానికి ఆంధ్రా, తెలంగాణ రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేయగా నిర్వహణ పూర్తిగా తెలంగాణ అధికారులు చేపడుతున్నారు. ఆదివా రం ఆంధ్రాకు సంబంధించిన సుమారు 20 మంది అధికారులు ఏపీ సీఎం పేషీ నుంచి వచ్చారు. వాక్‌వే బ్రిడ్జి గేట్‌కు తాళం వేసి ఉండటంతో తెలంగాణ ఎస్పీఎఫ్ అధికారులను తాళం చెవి అడిగారు. దాంతో వారు కొంత సమయం పడుతుందని చెప్పడంతో ఆంధ్రా అధికారులు దౌర్జన్యంతో గేట్ తాళం పగులగొట్టి వాక్‌వే బ్రిడ్జి మీదికి వెళ్లిపోయారు. 13వ గేట్ వరకు తమ ఆధీనంలో ఉన్నదం టూ తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలంగాణ ఉద్యోగులు వాపోతున్నారు. డ్యా మ్‌పై కంట్రోల్ రూమ్ 26వ గేట్ అవతల ఉన్నదని అక్కడికి వెళ్లి డ్యూటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫొటోలు, వీడియోలు ఉన్నతాధికారులకు పంపించినట్టు సమాచారం. ఈ ఘటనపై ఈఈ మల్లికార్జునరావును వివరణ కోరగా ఆంధ్రా అధికారులు తాళం పగులగొట్టిన విషయం తన దృష్టికి వచ్చిందని అన్నా రు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్య లు తీసుకుంటామని తెలిపారు. డ్యామ్‌పై పహారా కాస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆంధ్రా నుంచి ఎవరు వచ్చినా అనుమతిస్తున్నది.

# గొలుసుకుట్టు చెరువులకు రక్షణ

ఎన్ఆర్ఎస్‌సి నివేదిక ప్రకారం 44 ఏళ్లలో చాలా చెరువు కనుమరుగు అయ్యాయని, చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం అక్రమణలకు గురయ్యాయని, దీంతో చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నామని, చెరువల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలోనే హైడ్రాకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని, హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఉంటుందని, ప్రజల నుంచి హైడ్రాకు వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. 2500 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధిలో ఉందని, దశల వారీగా హైడ్రా పని చేస్తుందని తెలియజేశారు. తొలి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే పని అని, రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని, మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునర్జీవనం కల్పించడం జరుగుతుందని ఆయన వివరణ ఇచ్చారు.

# చదువుతూ పోరాడుతాం - చదువుకై పోరాడుతాం "ఏఐఎస్ఎఫ్"

**భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యారంగ సమస్యల పరిష్కారానికై. సమరశీల పోరాటాలు కొనసాగిద్దాం....**

**1936 ఆగస్టు12 న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించింది**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: ఎస్.కె.ఫహీమ్ దాదా**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.12/ అక్షరం న్యూస్ :**

సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయం వద్ద 89 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఎస్.కె. ఫహీమ్ దాదా,హాజరయి శ్వేతా అరుణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం భద్రుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మ హక్కు అని మా అంతం చేసినా స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా - విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం - చదువుకై పోరాడుతాం అంటూ



తెలంగాణ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించింది. శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, ప్రభుత్వ విద్యను, సెక్యులరిజాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని, సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ. ఎస్.ఎఫ్) 88 వసంతాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, భవిష్యత్తులో పాలకులు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ గా పోరాడుతామని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు జరుపుల ఉపేందర్, పట్టణ కార్యదర్శి మజ్జిగ రణధీర్, దాసరి శివ,విజయ్ కాంత్, వినయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక వర్గరాజ్యం కోసం శ్రమించిన కార్మిక నేత కెఎల్ మహేంద్ర

**సింగరేణి కార్మికులకు లాభాల వాటా సాధించిన ఘనత మహేంద్రదే**

**మహేంద్ర కన్న కలలు ,ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదు కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు**

**సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కెఎల్ మహేంద్ర 17వ వర్ధంతి**

**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఆగస్టు.12 అక్షరం న్యూస్**

సింగరేణి కార్మికవర్గానికి లాభాలవాటా సాధించి పెట్టిన ఘనతే కెల్.మహేంద్రదేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవఅధ్యక్షులు , కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సి కెఎల్.మహేంద్ర 17వ వర్ధంతిని సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత మహేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి సంస్థ నష్టాలకు సమ్మెలే కారణమంటూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోపణలపై కెల్ మహేంద్ర తీవ్రవంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి హామీని చట్టబద్ద హక్కుగా సాధించేందుకు మహేంద్ర కృషి చేశారని అన్నారు. రెండున్నర దశాబ్ధాలుగా కార్మికులు లాభాల వాటాను అనుభవిస్తుంటే ముఖ్యమంత్రులు లాభాల వాటా శాతాన్ని ప్రకటిస్తూ తామేదో కార్మికులకు మేలు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమాన అవకాశాలతో బ్రతుకుసాగించే లోకాన్ని నిర్మించాలని మహేంద్ర కలలు కనేవారని ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదన్నారు. సింగరేణి యాజమాన్యంతోపాటు జాతీయంగా, అంతర్జాతీయంగా యాజమాన్యాలతో జరిగిన చర్చల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించి పెట్టారని కొనియాడారు. శ్రామిక వర్గ శ్రేయోరాజ్యం కోసం తన జీవితకాలమంతా శ్రమించిన అంతర్జాతీయ శ్రామిక యోధుడు




కెఎల్.మహేంద్ర లేనిలోటు కార్మిక వర్గానికి తీరనిదని, ఆయన ఆశయాల సాధనకోసం కార్యకర్తలు పునరంకితం కావడం ద్వారానే ఆయన కోరుకున్న సమసమాజాన్ని స్థాపించగలమన్నారు. కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా, యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య, యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఆర్గ నైజింగ్ కార్యదర్శి జి. వీరస్వామి, నగేష్, కె.రాములు, గట్టయ్య, మాతంగి లింగయ్య, అన్యం లక్ష్మినారాయణ, యూసుఫ్, జహీర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యుత్ కోతలు

## పులికల్ దళితవాడే ఇందుకు నిదర్శనం

## ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్12: రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోజుల తరబడి కరెంట్ ఉండడం లేదు. తెలంగాణలో కరెంట్ కోతల్లేవని, అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే కరెంట్ కోతలపై ప్రభుత్వం అబద్దాలాడుతోంది అనడానికి ఈ ఘటనే నిదర్శనం అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం పులికల్ గ్రామంలోని దళిత వాడలో గత వారం రోజులుగా కరెంట్ లేదు. దళిత కుటుంబాలన్నీ చీకట్లోనే ఉంటున్నాయి. గ్రామంలోని ఇతర బీసీ కాలనీల్లో కరెంట్ ఉన్నప్పటికీ, దళిత వాడలో మాత్రం కరెంట్ లేదు. విషయంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దళిత వాడలో వారం రోజులుగా కరెంట్ లేదు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జర చూడండి అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా దళిత వాడ ప్రజలు గ్రామ సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. మాదిగలంటే ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా..? అని నిలదీస్తున్నారు. బీసీ కాలనీల్లో కరెంట్ ఉంది. సర్పంచ్ కూడా మా కాలనీకి రావడం లేదు. ఇప్పటికే అధికారులను అడిగాం.. కానీ పట్టించుకోవడం లేదు.. కరెంట్ లేకపోవడంతో కాలనీలోకి పాములు వచ్చినా కనిపించడం లేదని, ఇప్పుడే ఒక పామును చంపామని దళితులు వాపోయారు.

## షేక్ హసీనాకు ఆశ్రయం సరైనదే

న్యూఢిల్లీ,ఆగస్ట్12: బంగ్లాదేశ్‌లో హింసాత్మక నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి.. పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడంపై కాంగ్రెస్ సీనియర్, ఎంపీ శశిథరూర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. ' మనం షేక్ హసీనాకు సాయం చేయకపోతే అది భారతదేశానికే అవమానం అయ్యేది. స్నేహితుడితో మనం చెడుగా ప్రవర్తిస్తే ఎవరూ మనకు మిత్రులు కావాలని కోరుకోరు. షేక్ హసీనా భారతదేశానికి స్నేహితురాలు. భారత్ ఆమెకు సన్నిహితురాలు. స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నాడంటే సాయం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించకూడదు. భారత ప్రభుత్వం చేసిన పనిని నేను ఒక భారతీయుడిగా అభినందిస్తున్నాను. ఆమెకు భద్రత కల్పించి ఇక్కడికి తీసుకురావడానికి, ఇచ్చాక భద్రత కల్పిస్తూ భారత్ సరైన పని చేసింది' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇక పొరుగు దేశంలో అధికార మార్పిడి భారత్‌కు ఏమాత్రం ఆందోళన కలిగించబోదని ఆయన అన్నారు. ఈ మేరకు ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లోని పరిణామాలు భారత్‌తో ఆ దేశ సంబంధాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయని ప్రశ్నించగా.. బంగ్లాదేశ్‌తో భారత్‌కు సహజ సిద్ధమైన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు భారత్ తొలి లక్ష్యం అని అన్నారు. ప్రాధాన్యత పరంగా చూస్తే దేశం రెండవ స్థానంలో, ఏ రాజకీయ వ్యక్తి అయినా మూడవ స్థానంలో ఉంటారని చెప్పారు. 'మనం ఎలప్పుడూ బంగ్లాదేశ్ ప్రజలతో ఉన్నాం. 1971 యుద్ధం సమయంలో వారితోనే ఉన్నాం. బంగ్లాదేశ్ ప్రజలు కష్ట, సుఖాల్లోనూ వారి వెంటే ఉన్నాం. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా భారత్‌తో స్నేహపూర్వకంగానే ఉన్నారు. భారత్ కూడా ఆ సంబంధాన్ని మరింతగా దృఢంగా కొనసాగించింది. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య బంధంలో ఎలాంటి తగ్గుదల ఉండకూదు' అని శశిథరూర్ అభిలాషించారు. ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్‌లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం విషయంలో భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శశిథరూర్ వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా మహమ్మద్ యూనస్ తనకు తెలుసునని, అతను అత్యంత గౌరవనీయమైన వ్యక్తి అని మెచ్చుకున్నారు. జమాతే ఇస్లామీ లేదా పాకిస్తానీ ఐఎస్ఐ కంటే.. అమెరికాకే ఎక్కువ దగ్గరగా ఉన్నారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇక బంగ్లాదేశ్‌లో బలమైన ఉనికి ఉన్న చైనీయులు ఈ పరిణామంతో మరింత విస్తరించడానికి ఒక అవకాశంగా భావించవచ్చునని విశ్లేషించారు. ఇక మధ్యంతర ప్రభుత్వ కూర్పు ఎలాంటి ఆందోళనలు లేవని అన్నారు. దేశం శాంతి, మైనారిటీల రక్షణ కోసం తాత్కాలిక ప్రభుత్వ అధినేత చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 12 అక్షరం న్యూస్**

సమగ్ర శిక్ష ఉద్యోగులకు భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు పనితీవ్రత పెరగడం వలన చాలా మంది ఉద్యోగులు మరణిస్తున్నారని పెరిగిన నిత్యవసరుల ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశన నీస్పృహ లకు లోనై గుండెపోటుతో సగటున ప్రతినెలకు ఇద్దరు చొప్పున సమగ్ర శిక్ష ఉద్యోగులు మరణిస్తున్నారని మరణించిన సామాగ్రా శిక్ష ఉద్యోగులకు నివాళులు అర్పించారు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తిప్పని తిరుపతి అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కే దాసు రంగారెడ్డి జిల్లా టివి ప్రసాద్ వెంకట్ రాములు మమత గుండెపోటుతో మరణించారని దీంతో కుటుంబ వీధిన పడిందని ఇన్ని సమస్యలతో తక్కువ వేతనతో పని చేయక చేయలేక చాలా మనోవేదనకు గురవుతన్నారని ఇలాంటి ఘటన పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వీరికి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది గత 15 సంవత్సరాల ఉద్యోగాలు చేస్తున్న మాకు పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనం పెంచాలని మా సమస్యలే వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సామాగ్ర శిక్షా ఉద్యోగులు పరిష్కరించాల్సిన సమస్యలు వెంటనే క్రమబద్దికరణ చేయాలి క్రమపద్దీకరణ అయ్యేవరకు బేసిక్ పే మినిమం టైమ్స్ చేయాలి ఆరోగ్య భీమా ఐదు లక్షలు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగికి 10 లక్షలు ప్రయోజనం చెల్లించాలి అని మానవత దృక్పథంతో పై సమస్యలు పరిష్కరించనట్లయితే దశలవారీగా నిరసన తెలియజేసి సమ్మెకు పిలుపునివ్వడం జరుగుతుందని అన్నారు ఈకార్యక్రమంలో ఉద్యోగుల సంఘంఅధ్యక్షులు తిప్పని తిరుపతి ప్రధాన కార్యదర్శి రవిరాజ్ తాళ్లపల్లి మల్లయ్య కుంభాల సుధాకర్ రహీముద్దీన్ శ్రీలత సంధ్యారాణి రమేష్ సుందరగిరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## ప్రతీ భారతీయుడి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

**-అంబేద్కరును రెండుసార్లు ఓడించిన కాంగ్రెస్..**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి..**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు12 అక్షరం న్యూస్**

పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును కాంగ్రెస్ పార్టీ ఓడించిందని అలాంటి పార్టీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి అన్నారు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో తిరంగా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాత్రంత్ర్యం కోసం అనేకమంది మహనీయులు వారి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి భరతమాత ఒడిలో సేదదీరుతున్నారని కొనియాడారు అలాంటి దేశభక్తుల స్మరించుకోవడం భారతీయులుగా అందరి బాధ్యత అని గుర్తు చేశారు దీనిలో భాగంగానే ప్రతీ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసే కార్యక్రమానికి స్వీకారం చుట్టినట్లు తెలిపారు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్ళు పూర్తి కావస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాలు ఎగురవేసే కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ కమాన్ మీదుగా జెండా చౌరస్తా అమరునగర్ వరకు కొనసాగింది ఈ కార్యక్రమంలో నాయకులు తంగేడు రాజేశ్వరరావు పోల్సని సంపత్ రావు ఒల్లెపు తిరుపతి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ కారంగుల శ్రీనివాస్ రాజన్న పటేల్ కౌన్సిలర్ రాజం మహంతాకృష్ణ పెంజర్ల రాకేష్ బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కుక్క వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాంతీయ పార్టీలకు సెగ పెడుతున్న మోడీ !



ప్రాంతీయ పార్టీలకు దేశంలో రాజకీయ మనుగడ జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. బిజెపి ముఖ్యంగా మోడీ ద్వయం ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు గట్టిగా నిలదీయలేక పోతున్నారు. దేంలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ పార్టీలను కేంద్రం కూడా విశ్వాసంలోకి తీసుకోలేక పోతున్నది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి సమస్యపైనా చర్చ చేయకుండా మమ అనిపించడమే ఇందుకు నిదర్శనం. జిఎస్టీపై నిర్మలా సీతారామన్ తలబిరుసుగా సమాధానం ఇచ్చినా రాష్ట్రాల్లో గట్టిగా నిరసనలు తెలపలేక పోయారు. ప్రజల సమస్యలను నిలదీయడంలో ఈ పార్టీలు విఫలం అవుతున్నాయి. ఇకపోతే దారికి తెచ్చుకునే క్రమంలో జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించు కోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించ డం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలి గారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. బెయిల్ దొరక్క పోవడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. జార్ఖ్‌డ్ సిఎం సోరేన్ ఎలాగో బెయిల్ దక్కించుకుని మళ్లీ పీఠం ఎక్కారు. అయినా వీరికి తాత్కాలిక ఏరట మాత్రమే దక్కింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనయ కూడా బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్ల గొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం అని భావించారు. మొన్నట ఇపార్లమెంట్ ఎన్నికల్లో ఇది కొంత మేర సఫలం అయ్యింది. అందుకే కాంగ్రెస్ ఎక్కువ సీట్లను దక్కించుకోగలిగింది. అదే సమయంలో బిజెపి తన సీట్లను భారీగా కల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందు వల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. రాజకీయంగా మరింతగా బలపడేం దుకు మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశ మవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని

కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 10 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. సరికదా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయగలిగారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపితో జతకట్టడం ద్వారా బిజెపి లబ్ది పొందింది. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. తెలంగాణలో మోడీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. అందుకు పాలు రాష్ట్రాల్లో నేతలు ఇడి, సిబిఐ కేసుల్లో జైలుకు వెళ్లారు. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. అయితే ఆయన చట్టపరంగా పోరాడి బెయిల్ తెచ్చుకోగలిగారు. ఇప్పుడు ఆయన ఇక తన పోరాటం బిజెపిపైనే అని ప్రకటించారు. అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజారంజక పాలన సాగిస్తేనే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండలదు.

# రాహుల్ ప్రమాదకర వ్యక్తి

## సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్

న్యూఢిల్లీ,ఆగస్ట్12: 'రాహుల్ గాంధీ చాలా ప్రమాదకరమైన వ్యక్తి. అంటూ..సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకొని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు' అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానమిని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. 'సెబీ' పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. 'ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు? ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే.. ఎవరు జవాబుదారీగా ఉంటారు? ప్రధాని మోదీనా? సెబీ ఛైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా?' అని 'ఎక్స్' వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. దీనివల్ల భారతీయ స్టాక్ మార్కెట్‌లో గణనీయమైన ప్రమాదం పొంచి ఉందనే విషయం ప్రజల దృష్టికి తీసుకురావడం లోక్‌సభా ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.



## భద్రాచలం ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంచుకొని రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : లోని ఆదర్శ నగర్ కాలనీలోని ఇంటిలో మరియు జగదీశ్ కాలనీలో మరియొక ఇంటిలో తాళం పగలగొట్టి దొంగతనమునకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులులో మొదటి వ్యక్తి మాలోత్ విక్రమ్, తండ్రి :శంకర్ రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన వ్యక్తి మరియొక వ్యక్తి వేములవాడ జీవన్ ప్రకాష్, తండ్రి :ప్రసాద్ రావు సుందరయ్య నగర్ కాలనీ, భద్రాచలం నకు చెందిన ఇద్దరు కలిసి తాళం వేసివున్న ఇళ్లను ఎంచుకొని రాత్రి సమయం దొంగతనం చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులు తో జల్సాలు చేస్తున్న వారిని ఈ రోజున పట్టుకొని వారి దగ్గర నుండి సుమారుగా ఎనిమిది తులాలు బంగారం, ఇరవై తులాల వెండి మరియు ఒక సెల్ ఫోన్ ను వారి వద్ద నుండి స్వాదినాపరుచుకోవటం అయినది దీనిలో మొదటి వ్యక్తి అయినా మాలోత్ విక్రమ్ పైన గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటుగా మహబూబాబాద్ జిల్లా లోను పలు దొంగతన కేసులు నమోదు అయినాయి ఇద్దరు దొంగలును పట్టుకోవడంలో తనతో పాటుగా సహాయపడిన తోటి సిబ్బంది ని భద్రాచలం ఎస్ హెచ్ ఓ సంజీవ రావు అభినందించి ఆ ఇద్దరు ముద్దాయిలును అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపనైనది

## తీజ్ ముగింపు వేడుకల్లో దయాకర్ రెడ్డి ఆట పాట...



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : మండలంలోని సాయి గణేష్ నగర్ లో ఆదివారం బంజారాల తీజ్ పండుగ ముగింపు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బంజారాలతో కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్, తుమ్మలపల్లి నరేందర్ , తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బానోత్ సాయి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం ఖిల్లా ను పరిశీలించిన ఎంపీ రఘురాంరెడ్డి..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం: నగరం నడిబొడ్డున ఉన్న చారిత్రక ఖిల్లా ను ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం పరిశీలించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ఖిల్లాను ఎక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఖిల్లా పైకి రోప్ వే ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని ప్రకటించారు. ఇది పూర్తయితే.. రాష్ట్రంలో మంచి పర్యాటక కేంద్రం గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖిల్లా పైన కలియతిరిగి.. చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై మంత్రులు, ఎంపీ చర్చించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- పంచాయతీ కార్మికుల నిరసన దీక్షను ప్రారంభించిన మచ్చ వెంకటేశ్వర్లు
- సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదు
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్
- పంచాయతీ కార్మికుల సమస్యలపై ఆర్డిఓ కి వినతి పత్రం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికుల ఒకరోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులు సమ్మె చేసినప్పుడు వారి సమ్మెను పట్టించుకోకపోతే ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు శిబిరాల వద్దకు వచ్చి అనేక ఉపన్యాసాలు ఇచ్చి మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం 26000 చేస్తామని అర్హులైన వాళ్ళందరిని పర్మినెంట్ చేస్తామని పని భద్రత కల్పిస్తామని వారి సమస్యలు మొత్తం పరిష్కరిస్తామని ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేదని విమర్శించారు. ఈరోజు ఒక్కరోజు సమ్మెతో సరిపెట్టామని భవిష్యత్తులో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో నిరవధికసమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మె అనంతరం ర్యాలీగా ఆర్డిఓ ఆఫీస్ కి వెళ్లి అక్కడ నిరసన తెలియజేసి ఆర్డిఓకి గ్రామపంచాయతీ సమస్యల మీద వినతి పత్రం అందించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ మేము గతంలో జిల్లా కలెక్టర్ కి రాష్ట్ర కమిషనర్ కి రాష్ట్ర మంత్రి సీతక్క కి అనేక దఫాలుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల మీద రిప్రజెంటేషన్ ఇచ్చినమని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వాలు స్పందించడం లేదని కావున వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలుపుతూ ఇప్పటికైనా కనీస వేతనం 26,000 ఇవ్వాలని పని భద్రత కల్పించాలని అర్హులైన వారిని కార్యదర్శులుగా మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. అదేవిధంగా అందరికీ ఈఎస్ఐ,పిఎఫ్, ఇన్సూరెన్స్, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో గారికి ఇచ్చినమని పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో వ్యాకాస జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి సిఐటియు పట్టణ నాయకులు ఎం నాగరాజు జి లక్ష్మణ్, రామకృష్ణ మురళి ప్రసాద్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు చెన్నకేశవులు, శ్రీను, మనోజ్ రెడ్డి, విజయ, భాను , రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# నిద్రలేచింది మొదలు... పనిలో నిమగ్నమవ్వాలి..



- ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి..
- వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది..
- ఖచ్చితంగా వారి పరిధిలోని క్లస్టర్లోనే ఉండి పనిచేయాలి..
- వచ్చే సోమవారం నాటికి ఇది అమలుకావాలి..
- గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి .
- వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : నిద్రలేచింది మొదలు...

పనిలో నిమ్మగమవ్వాలి.. ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలి... అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు... స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారు... పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదుల అందాయి... మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరుగుతుంది. ఇదే పునరావృతం అయితే ఊరుకునేది లేదు... వారికి ట్రాన్స్ ఫర్ అనేది ఉండదు... శాఖాపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు. ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసే వారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డీపీవోకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రతి గ్రామ పంచాయతీల్లో డైనమిక్ గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లాంటి మేజర్ గ్రామ పంచాయతీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని... అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పాఠశాలలకు 200మీటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### ప్రజలను వేధిస్తే.... టార్గెట్ చేస్తా...

ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందలించనని... కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారికి ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అంగన్ వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చుతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ.... రైతు రుణమాఫీ ఎంతమందికి అందింది... ఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపొందించాలన్నారు. అందనివారికి ఏ రిమార్క్ కింద అందలేదో అనేది కూడా చెప్పాలన్నారు. పామాయిల్ సాగు, ఖరీఫ్ పంటలపై దృష్టిసారించాలని సూచించారు. రైతు వేదికల వద్ద రైతు సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, డీపీవో, డీఎల్ పీవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ తండ్రి కొడుకులు మృతి

జనగా మ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్ ), ఆగస్టు 12: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని భాంజీపేట గ్రామానికి చెందిన తాటికాయల కొంరయ్య (60), అతని కుమారుడు తాటికాయల కుమార్ (40) సికింద్రాబాద్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. బాంజీపేటకు చెందిన తాటికాయల కొంరయ్య గత కొద్ది సంవత్సరా క్రితం కుటుంబసభ్యులతో సహా సికింద్రాబాద్ కు వలస వెళ్లి సికింద్రాబాదు లో ని చిలకలగూడలో ఆటో నడుపుతూ జీవనోపా పొందుతూ కుటుంబసభ్యులను పోషిస్తున్నాడు. సికింద్రాబాద్ నుండి భాంజీపేటలో జరిగే బంధువుల శుభకార్యానికి హాజరయ్యేందుకు తాటికాయల కొంరయ్య సొంత ఆటోలో కొడుకు కుమార్, కోడలు స్వప్న, మనుమడు క్రిష్త తో కలిసి ఈ నె 11వ తేది ఆదివారం సికింద్రాబాద్ నుండి బయలుదేరారు. మండలంలోని నిడిగొండ వద్ద జాతీయ రహదారిపై ఈ నెల 11 తేదీ రాత్రి ఆటోను లారీ ఢీ–కొంది. ఘటనలో ఆటోలో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన తండ్రి, కొడు కులు కొంరయ్య, కుమారు ని సికింద్రాబాద్ ఎంజీఎం ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెం దారు. ఎస్ఐ డి.నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా గోమాత పుట్టినరోజు వేడుకలు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగస్ట్ 12, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచ్ ఐల రమేష్ దంపతులు గోమాత రెండవ సంవత్సర పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం గోశాల నుంచి గోవును తీసుకొచ్చి పెంచుకున్నానని. తమ ఇంట్లో పిల్లల్లో ఒక ఆడపిల్లగా భావించి లక్ష్మి అని నామకరణం చేశానని తెలిపారు. సకల దేవతల స్వరూపం గోమాత అని, భక్తిశ్రద్ధలతో పూజిస్తే సర్వ పాపాలు నశిస్తాయని,అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయని, అందరూ గోమాతను పూజించాలని సూచించారు. 2 వ, పుట్టినరోజు సందర్భంగా గో మాతకు శాలువా కప్పి, పూలదండ వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనను పటిష్ట కార్యాచరణతో విజయవంతం చేయాలి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి పర్యటనను పటిష్ట కార్యాచరణతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాద్రి జిల్లాలో లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తర్వాత వైరాలో 50 వేల మంది రైతులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు, వారికి కేటాయించిన విధులను మనసుపెట్టి నిర్వర్తించాలన్నారు. ఈ నెల 14న సీనియర్ అధికారులు, మంత్రులు జిల్లాకు రానున్నట్లు, వసతి ఏర్పాట్లలో లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆగస్టు 15న కలెక్టరేట్, పెరేడ్ గ్రౌండ్స్ లో పతాక ఆవిష్కరణ పిదప, సాంస్కృతిక కార్యక్రమాలు, అవార్డుల ప్రదానం ఉంటుందని, ఉదయం 11.30 గంటలకల్లా విధులు కేటాయించిన అధికారులు వైరా సభాస్థలి చేరుకోవాలన్నారు. స్టేజ్ పై ఏర్పాట్లు, ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించడం చేయాలన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖలకు డెకరేషన్ బాధ్యతలు అప్పగించామన్నారు. 200 మందితో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 8 ఎంక్లోజర్లు వుంటాయని, క్రౌడ్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని అన్నారు. 4 చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ప్రవేశం, నిష్క్రమణ లపై అవగాహన కల్గివుండాలన్నారు. 3 గ్రీన్ రూమ్ లకు బాధ్యులను కేటాయించాలన్నారు. అగ్నిమాపక అధికారులు ఫైర్ ఇంజన్, అగ్నిమాపక పరికరాలతో అందుబాటులో వుండాలన్నారు. జనరేటర్లు అందుబాటులో ఉంచాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలని ఆయన తెలిపారు. బారికేడ్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య శిబిరాలను హెలీప్యాడ్, సభాస్థలిలో ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో, ఎక్కడ తప్పిదాలకితావివ్వకుండా పర్యటన సాఫీగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని ఎంతో చారిత్రాత్మక ప్రాంతం





- **కిన్నెరసాని గురించి చాలా కావ్యాల్లో, అనేక గ్రంథాల్లో ప్రస్తావన ఉంది...**
- **వరల్డ్ బెస్ట్ కన్సల్టెన్సీ ని ఎంపిక చేసి కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి పనులు అప్పగించే ఆలోచనలో ఉన్నాం...**
- **జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం ఉపముఖ్యమంత్రి : బట్టి విక్రమార్క మల్లు**

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.12/ అక్షరం న్యూస్బీ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, పర్యాటక శాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి జిల్లాలో పర్యాటకశాఖ అభివృద్ధి చేయడంలో భాగంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా మంత్రులు స్థానిక శాసనసభ్యులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి కిన్నెరసాని ప్రాజెక్టులో బోటులో విహరించి కిన్నెరసాని అభయారణ్య ప్రాంతాన్ని, దీవులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కిన్నెరసాని ప్రాజెక్ట్ వివరాలు నీటి నిలువల గురించి ఉపముఖ్యమంత్రి మరియు పర్యాటక శాఖ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా అందరికీ భోజనాలు వడ్డించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు.

### జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి కొరకు తగిన చర్యలు తీసుకోవాలి ఉపముఖ్యమంత్రి భట్టి

కిన్నరసాని అనేది చాలా చరిత్రత్మకమైనదని, దీనిగురించి చాలా కావ్యాల్లో, అనేక గ్రంథాల్లో కిన్నెరసాని ప్రస్తావన ఉందని, చుట్టూ పచ్చని చెట్లు.. మధ్యలో విశాలమైన నీటి వనరు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కిన్నెరసాని ప్రాజెక్టు అన్ని రకాలుగా అవకాశం ఉందని అన్నారు. పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ కు పర్యాటక రంగం అభివృద్ధి కొరకు తగిన చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ నేపథ్యంలోనే సంబంధిత ఇరిగేషన్, ఫారెస్ట్, విద్యుత్తు, పర్యాటక ఇతర సమన్వయంతో అభివృద్ధి చేస్తామని, వరల్డ్ బెస్ట్ ఒక కన్సల్టెన్సీ ని ఎంపిక చేసి కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి పనులు అప్పగించే ఆలోచనలో ఉన్నామన్నారు.అధికారులు ఖమ్మం జిల్లాకు ప్రాజెక్ట్ రిపోర్ట్ పంపితే కేంద్ర నిధులతో ముందుకు వెళ్తాం అన్నారు. పర్యాటక పటంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దుతాం అన్నారు.

### జిల్లాను పర్యాటకం అనే పదానికి ఒక పర్యాయపదంగా తీర్చిదిద్దుతాం పర్యాటక శాఖ మంత్రి : జూపల్లి కృష్ణారావు

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పర్యాటక ప్రాంతాలను కోరుతున్నారు. నెలలో ఒకసారి అయినా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి పర్యాటక ప్రాంతాల్లో విడిది చేయాలి ,దీని ద్వారా పర్యాటక ప్రాంతాలు ప్రాచుర్యం లోకి వస్తాయి అన్నారు. దీని ద్వారా పర్యాటకుల సంఖ్యతో పాటు ఆదాయం పెరుగుతోందని,

టూరిజం ప్రమోషన్ లో భాగంగా ఇవాళ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించామని, కిన్నెరసాని రిజర్వాయర్ లో బోటులో విహరించారు. కెన్నెరసానిని వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్ గా తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. హైల్యాండ్స్ లో కాటేజీల నిర్మాణానికి సంబంధించి పర్యావరణ అనుమతులు, సాధ్యాసాధ్యాలపై చర్చించారు. జిల్లాను పర్యాటకం అనే పదానికి పర్యాయపదంగా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. అనంతరం10.77 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కిన్నెరసాని లో జరుగుతున్న కాటేజీ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం కొత్తగూడెంలో రూ. 12.36 కోట్లతో నిర్మిస్తున్న హరిత హోటల్, కన్వెన్షన్ సెంటర్ పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని హంగులతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల్లో పనులు పూర్తి అవుతాయని అధికారులు వివరించారు.

### కిన్నెరసాని అభయారణ్యం లో అతిపెద్ద జింకల పార్కుగా ఏర్పాటు చేయవచ్చు ..కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

కిన్నెరసాని అభయారణ్యంలో ఉన్న జింకల పార్కును విస్తరణ చేపట్టడం ద్వారా రాష్ట్రంలోనే అతిపెద్ద జింకల పార్కుగా ఏర్పాటు చేయవచ్చు అని, అదేవిధంగా కిన్నెరసాని తీగల వంతెన మరియు ట్రెక్కింగ్ ను ఏర్పాటు చేయాలని పర్యటక శాఖ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం జిఎం హోటల్స్ నాథన్ కట్టి, టూరిజం డి ఈ రామకృష్ణ, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, అటవీశాఖ ఉన్నతాధికారులు, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల, గురుకులాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్ )డేవిడ్ రాజ్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : ఆశ్రమ పాఠశాల, గురుకులాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి యొక్క ఆరోగ్య స్థితిగతులతో పాటు అనధికారికంగా పిల్లలు బయటికి వెళ్లకుండా ఎప్పటికప్పుడు సంబంధిత ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్ )డేవిడ్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున, వివిధ సదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాల కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్తి శిక్షణలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, డి ఎం జిసిసి దావీద్,ఏడి అగ్రికల్చర్ భాస్కర్, కొండరెడ్ల అధికారి నరేష్, ఏపీ ఓ పవర్ మునీర్ పాషా,డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్ ,మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు. హెచ్ ఈ ఓ లింగా నాయక్, జేడీఎం హరికృష్ణ, భద్రమ్మ, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏ ఐ ఎస్ ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 12/ అక్షరం న్యూస్ :

ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏ ఐ ఎస్ ఎఫ్ దిమ్మ వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు న్యాయవాది సాధన పల్లి సతీష్ హాజరై జండా ఆవిష్కరించి కార్యక్రమానికి వచ్చినటువంటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటిసారిగా చరిత్రలో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య అని కొనియాడారు. బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానం కు వ్యతిరేకంగా పోరాడింది ఏఐఎస్ఎఫ్ మాత్రమే అన్నారు.ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి నేటికీ 89 సంవత్సరాలు అయిందని ఇప్పటికీ దేశంలో ఉన్న అనేక విద్యార్థి ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్ పాల్గొని, అనేక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఉద్యమించిందని అన్నారు. రానున్న కాలంలో విద్యారంగ సమస్యల పట్ల ఏఐఎస్ఎఫ్ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కొక్కిరేణి అశోక్ కుమార్, కంభం మెట్టు శ్రీనివాస్ కవిటపూ మహేష్, సీతారామరాజు,విద్యార్థులు సురేష్, రాజు, భరత్ ,కుమార్ సంధ్య, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బోడ సోనీ దశదినకర్మకు హాజరైన డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

సోమవారం పండితాపురం గ్రామం సీఎం తండాకు చెందిన బోడాసోని దశదినకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కామేపల్లి మండల మాజీ జడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ బోడా సోని కుటుంబ సభ్యులు బోడ బద్రు బోడా అమ్రు బోడ రాంబాబు బోడ చిరంజీవి బిక్కులాల్ నాగరాజు మనో ధైర్యాన్ని కల్పించారు. భూక్య నాగేంద్రబాబు బానోత్ లక్ష్మానాయక్ ధరావత్ విన్ని బాబు భూక్య శ్రావణ్ కుమార్ ధర్మ సోత రవి బోడా బావసింగ్ లావుడియా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


## మణికొండ పుప్పాలగూడలో చినుకుపడితే వాగును తలపిస్తున్న వైనం

**పరిష్కరించాలని కోరిన ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చినకుపడితే చిత్తడిగా మారుతుందని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ గ్రామ పంచాయతీ ఇంతింతై వటుడింతై అన్న చందంగా శీఘ్ర గతిగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం మణికొండ కౌన్సిల్ గా రూపాంతరం చెందిందన్నారు. 11 వ వార్డులోని నానక్‌రాంగూడ, క్రీన్స్ టెర్నినస్ రోడ్డులో చిన్నపాటి వర్షానికే వాగులు, వంకలు వంకలుగా పారుతుందని, వర్షపునీటి నుంచి దాటాలంటే నరకయాతన అనుభవిస్తున్నారని సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. చిన్నపాటి వర్షానికి రోడ్డుపై వాగులు వంకలుగా పారుతున్న వర్షపు నీటి నుంచి దాటాలంటే నరకయాతన అనుభవించాల్సిన అవసరం ఉందని మోటార్ సైకిల్, కార్లు ఎక్కడివక్కడే ఆపు కోవాల్సి వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ రోడ్డు వర్షపు నీరు సరైన పద్ధతిలో పోయే విధంగా మరమ్మత్తులు చేసి ప్రజలకు మేలు చేయాలని మణికొండ కౌన్సిల్ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు కోరుతున్నారు.

## ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం..





ఖమ్మం/తల్లాడ ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

ఆదరణ ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహా అన్నదానం విజయవాడ దొడ్డ శ్రీనివాసరావు తమ్ముడు దొడ్డ గోపాలరావు భారతి కుమారుడు భాను ప్రకాష్ సాయి

లలిత వివాహ మహోత్సవ సందర్భముగా అన్నదాన కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నిస్సి హరిణి అందరికీ భోజనం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ సభ్యులు దొడ్డ శ్రీనివాసరావు దాచేపల్లి రాము, దాచేపల్లి ముత్యాలరావు మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, చలవాది చిన్న కృష్ణమూర్తి, చల్లా సత్యనారాయణ చలవాది కృష్ణమూర్తి ఆర్టిసి చెడే రామ్ కోటేశ్వరరావు లో పాల్గొన్నారు. ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఈ కార్యక్రమం నిర్వహించిన కుటుంబ సభ్యులకు పెళ్లిరోజు జరుపుకుంటున్న దంపతులకు పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..

**ఖమ్మం/వైరా ఆగస్టు 12 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పాలెటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పగడాల మంజుల, పల్లపు కొండలు, కొప్పురావురి శబరినాథ్, ధర్నా రాజశేఖర్, మేదారి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన మణికొండ బీఆర్ ఎస్ పార్టీ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు నానకరామ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో గల క్రిన్స్ టెర్మినస్ విల్లాలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధన్‌రాజ్ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో ప్రజల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకూ కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకుండా పోయిన విషయం తెలుసుకోవడం జరిగిందని, మున్ముందు ఆ పొరపాట్లు జరగకుండా అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పార్టీ పునర్నిర్మాణం జరుపుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, మణికొండ కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, విజయలక్ష్మి, రేఖా, సీనియర్ నాయకులు ముతంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్, జై, బుద్దోల్ బాబు, దిలీప్, భాను, ఉపెందర్నాథ్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, యాలల కిరణ్, ఎర్రోళ్ల రమేష్, శివాజీ, ఆరీఫ్, సయ్యద్ రఫిక్, ఎల్లస్వామి, అలి, అశోక్, కృపాకర్, మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో మంచినీటి బబుల్స్‌ను ఏర్పాటు చేయించిన సిద్ధిరాల సంతోష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతుల కోసం ధాతలు ఉదారంగా ముందుకు రావడం అభినందనీయమని స్థానిక నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి వ్యాఖ్యానించారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం సిద్ధిరాల సంతోష్ సహకారంతో ఐదు అంగన్వాడి కేంద్రాలకు వాటర్ బబుల్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రానికి అవసరమైన వాటిని సమకూర్చడం అభినందనీయమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ.. నవ యువ యూత్ క్లబ్ అంగన్వాడీ కేంద్రంలకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ అభివృద్ధి తోడ్పడుతున్నారన్నారు. వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు కనకవ్వ, అనిత, మాధవి, సుజాత, స్వప్న, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల అదుపు సాధ్యం : కార్పొరేటర్ సాగర్‌గౌడ్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : నేరాల అదుపులో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా పని చేస్తాయని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 20 వ డివిజన్ కార్పొరేటర్ సాగర్‌గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఎన్‌ఎఫ్‌సీ కాలనీలో 30 కెమెరాలను కార్పొరేటర్ సాగర్‌గౌడ్ సొంత నిధులతో మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సాగర్‌గౌడ్ మాట్లాడుతూ.. కార్పోరేషన్లోని 20 వ డివిజన్‌లో సీసీ కెమెరాలను సొంత నిధులతో ఏర్పాటు చేయించామన్నారు. ప్రస్తుత తరుణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాల అదుపు సాధ్యమవుతుందన్నారు. డివిజన్ పరిధిలో జరిగే నేరాలను సాధ్యమైనంత వరకు పరిష్కరించవచ్చని వివరించారు. పోలీసులకు ఈ కెమెరాలు ఎంత ఉపయుక్తంగా మారనున్నట్లు వివరించారు.

## పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి - కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : చెట్లు నాటి వాటిని సంరక్షించడం వల్ల మన పర్యావరణాన్ని మనం ఎంతో మేలు చేసిన వారమవుతామని మణికొండ మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. వృక్ష సంపదను పెంపొందించుకోవడం మన అందరి సామాజిక బాధ్యత అని ఆయన వ్యాఖ్యానించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో చెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మన పర్యవరణ పరిరక్షణలో చెట్లు ఎంతో కీలక పాత్రను పోషిస్తాయని వివరించారు. ఈ మేరకు ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు సైతం ఒక అడుగు ముందుకు వేయాలని వివరించారు. మన భవిష్యత్ తరాలకు వృక్ష సంపదను అందించే బాధ్యత మనపై ఉందన్నారు. మన జీవితంలో పర్యావరణం మనకు ఎలాంటి ఆహ్లాదకర వాతావరణాన్ని అందించిందో అదే విధంగా పర్యావరణ పరిరక్షణకు మనం చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తాం : మున్సిపల్ చైర్మెన్ నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 12/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మున్సిపాలిటీ చైర్మెన్ నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డులో రూ.48 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి సమస్యలతో పాటు ఇతర సమస్యలపై సైతం దృష్టి కేంద్రీకరించినట్లు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు ప్రణాళికబద్ధంగా పనులను చేపట్టనున్నట్లు వివరించారు. చేపట్టిన పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రామకృష్ణ రెడ్డి, బుదోళ్లు శ్రీరాములు, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నాయకులు ముత్యాలు, కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, సాయి రెడ్డి, శ్రవణ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతు సదస్సును జయప్రదం చేయండి...

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**



ఖమ్మం/ వైరా ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

ఆగస్టు 15న వైరాలో నిర్వహించేరైతు సదస్సుకుమున్సిపాలిటీ పరిధిలోని 20

వార్డు లనుండి రైతులు, రైతు కార్మికులు,ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలిరావాలనివైరా ఎమ్మెల్యే మాలోతు. రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రివర్గం మొత్తం అదే సభ నుండి రెండు లక్షల రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపడతారని, వైరా రిజర్వాయర్ను కృష్ణ గోదావరి జనాలతో అనుసంధానం చేస్తారని, ఇది వైరా మండల మరియు మున్సిపాలిటీ రైతులకు ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలు ఉన్న మన వైరా నియోజకవర్గంలో నుంచి రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయల కార్యక్రమాన్ని చేపట్టటం చారిత్రాత్మక నిర్ణయం అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫైట్ వైస్ చైర్మన్ బుర్ర. రాజశేఖర్,పిసిసి కార్యదర్శి

కట్ల రంగారావు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతనానికి జైపాల్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదునూరు సీతారాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిలా హరినాథ్,కట్ల.సంతోష్, రేచర్ల రామారావు ,బోళ్ల గంగారావు, పల్లపు కొండలు, కట్ల నాగరాజు, వెంపటి రంగారావు,నంద్రు నాగరాజు, కొప్పురావూరి శబరినాథ్, కర్నాటి హనుమంతరావు, రేచర్ల నాగేశ్వరావు ,పనితీ. శ్రీనివాసు.పనితీ సైదులు, పూవాళ్ల రాము పమ్మి ఆశోక్, పొటు.మధు,వేముల కుమార్,పాలేటి నరసింహారావు,కొల్లి రమేష్,గొల్లపూడి కృష్ణారావు, రేచర్ల రామారావు,గుత్తికొండ వీరబాబు,చావా కుమార్,బత్తుల శ్రీనివాస్,నడిపి వెంకటేశ్వర్లు, కట్ల ప్రసాద్,ఆది ఆనందరావు, తాళ్ల వసంతరావు, సయ్యద్ అన్వర్, వైరా మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కంభంపాటి సత్యనారాయణ, పాషా,గరిడేపల్లి కిషోర్,ఖమ్మం మీరా, గుగులోత్ ఉపేందర్, పండు, షేక్ అన్సర్. తదితరులుఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎంపీ కావ్యను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామ్మూర్తి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 12: వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య ను సోమవారం హనుమకొండలోని క్యాంప్ ఆఫీసులో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన రాపోలు రామ్మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు త్వరలో ఎంపీ నిధుల నుండి గ్రామాల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తానని ఆమె హామీ ఇచ్చారు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత రాపోలు పృథ్వి తదితరులు పాల్గొన్నారు

## మరణించిన "సమగ్ర శిక్షా" ఉద్యోగులకు నివాళులు..

ఖమ్మం/ వైరా ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రంలో సమగ్ర శిక్ష

ఉద్యోగులు మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులర్పించారు. సమగ్ర శిక్షా –ఉద్యో గులకు ఉద్యోగ భద్రత లేనందున, తక్కువ వేతనాలతో పాటు పని తీవ్రత పెరగడం, పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ, నిస్పులకు లోనై గుండెపోటుతో సగటున ప్రతి నెలకు ఇద్దరు చొప్పున కొన్ని వందల మంది మరణించారు. గడిచిన నెల రోజుల్లో ఖమ్మం జిల్లా దాసు, రంగారెడ్డి జిల్లా-ప్రసాద్, నారాయణ పేట జిల్లా - వెంకట్ రాములు, ఆదిలాబాద్ జిల్లా- మమత గుండెపోటుతో మరణించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు క్రమబద్ధీకరణ చేయాలి,తక్షణమే బేసిక్ పే మినిమం టైం స్కేల్స్) అమలు చేయాలి,

ఆరోగ్య భీమా 5 లక్షలు, జీవిత భీమా 10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి 10 లక్షల ప్రయోజనం కల్పించాలి,మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే ఎక్స్గ్రేషియా ప్రకటించాలిసమగ్ర శిక్షా ఉద్యోగులకు- ఉద్యోగ భద్రత కల్పించాలి.

మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు - ఎక్స్ గ్రెషియా ప్రకటించాలి,సమగ్ర శిక్షా ఉద్యోగుల ఐక్యత - వర్ధిల్లాలి నినానాదాలు చేశారు.ప్రభుత్వం మానవతా దల్పథంతో పై సమస్యలు పరిష్కరించని యెడల దశల వారిగా నిరసనలు తెలియచేసి సమ్మెక్రు పిలుపు ఇస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది రవి బాబు,ఏసు కృప ,సైదమ్మ పాల్గొన్నారు.

## డ్రగ్స్ ఇవీటిజింగ్ పై గాయత్రి కళాశాలలో అవగాహన సదస్సు



పెద్దపల్లి టౌన్ ఆగస్టు 12 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో డ్రగ్స్ ర్యాగింగ్ సైబర్ క్రైమ్ పై పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు ఏఎస్ఐ రామస్వామి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ దేశానికైనా యువతే శక్తి సమాజం దేశం అభివృద్ధిలో యువతశక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ లో గరిష్ట సంఖ్యలో యువత చేరడం చాలా ముఖ్యం దేశం యొక్క సవాలును స్వీకరిస్తూ నేడు మనం నషాముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యతగా ఉండి సమాజం కుటుంబం స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా డ్రగ్స్ రహితంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు అదేవిధంగా కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేశారు ఎవరైనా డ్రగ్స్ ర్యాంగింగ్ ఎవిటిజింగ్ కి పాల్పడినట్లయితే వారి పేరు అడ్రస్ తో పాటు కంప్లైంట్ బాక్స్ లో వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ జే రవీందర్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినమాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య..



ఖమ్మం/వైరా ఆగస్టు 12 (అక్షరంన్యూస్)

వైరా మండలం అష్టగుర్తి గ్రామానికి చెందిన వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను( శ్యామ్ కుమార్- మేరీ) ఆశీర్వదించి పిల్లా పాపలతో ఆరోగ్యంగా ఉండాలని వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య ఆశీర్వదించారు. ఆయనతోపాటు వైరా మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు పిల్లాపాపలతో హాయిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు ఇటికల మురళి, సైదుబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్



రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 12 అక్షరం న్యూస్:

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన మారం రాజమ్మ కుటుంబాన్ని సోమవారం మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ పరామర్శించారు. రాజమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని అధైర్యపడవద్దని భరోసా కల్పించి, మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు 25 కేజీల రైస్ బ్యాంకు తోపాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మైదం బుచ్చయ్య, నాయకులు దాసిపల్లి రాజిరెడ్డి, గౌర్రె కొమురయ్య, మెండే ఓదెలు, కొమ్ము బీరయ్య, జక్కుల గణేష్, గోడిసెల సంతోష్, కన్నూరి శ్రీకాంత్, చిప్పకుర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తంటికొండ ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

ఆగస్టు 12 అక్షరం న్యూస్:

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషి తీసుకువెళ్లగా గోకవరం నుండి తంటికొండ గ్రామం లో గల వేంకటగిరి కొండ శిఖరము పై కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి స్వయం భూ పాదం గల దివ్య క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు రూ. 3.75 కోట్ల తో నిర్మించనున్న సి సి రోడ్డు(దేవస్థానం ఘాట్ రోడ్డు, సపోర్టింగ్ గోడ తో సహా )పనులు నిర్మాణాలు. దేవాలయం వద్ద ఘాట్ రోడ్ పనులతో ప్రారంభం అయినవి. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వం, మార్గదర్శకత్వం లో కోరిన కోరికలు తీర్చే తంటికొండ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం మరింత అభివృద్ధి పదం లో పయనించనుంది. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

## ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్లో సైకాలజీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి



ఆగస్టు 12 అక్షరం న్యూస్:

కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 7: స్థానిక గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి చేతుల మీదుగా సైకాలజీ మెటీరియల్ అందజేశారు. ఈరోజు సబ్జెక్టు పెడగాజి విద్యార్థులకు దుర్గాప్రసాద్ టీచింగ్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మణి మాట్లాడుతూ మీ అందరి భవిష్యత్తు కోసం ఫౌండేషన్ ద్వారా మేము చేస్తున్న ఈ కార్యక్రమంలో మీ అందరూ టీచర్లుగా ఉద్యోగాలు పొంది జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు మాట్లాడుతూ 11 రోజులుగా టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ జరుగుతుందని 549 మంది ఈ కోచింగ్ సెంటర్ లో అడ్మిషన్ పొందగా ప్రతిరోజు 350 మందికి తప్పకుండా కోచింగ్ తీసుకుంటున్నారని మీ కుటుంబాలను పోషించేందుకు నూటికి నూరు శాతం టీచర్స్ గా ఉద్యోగం సాధించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం తీసుకున్నానని వీరందరూ టీచర్స్ గా ఉద్యోగాలు సాధించి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విద్యార్థిలందరిని ఉద్దేశించి ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్, కొత్తకొండ బాబు, సూర్యనారాయణ, గద్దె మారుతి, సిహెచ్. యస్. వి. ప్రసాద్, ఉదయ భాస్కర్ చౌదరి, సురేష్, బాలాజీ, సిహెచ్ బొడ్డు దొర, మల్లేశ్వరరావు, జోసఫ్ పాల్గొన్నారు.

# క్రిస్టియన్ ముస్లిం లకు వరించిన వరలక్ష్మి రూపులు..

### బంగారు వరలక్ష్మి కనుక -2 నేటితో ముగిసింది... అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు..







ఆగస్టు 12 అక్షరం న్యూస్

ఇంటికీ దీపం ఇల్లాలు, స్త్రీ మూర్తులు సంతోషంగా ఉంటే లోకం క్షేమంగా ఉంటుందని, భావించి మహిళలందరిలో హైందవ చైతన్యం తీసుకురావాలనే దృఢ సంకల్పంతో చేపట్టిన బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా విశేషా స్పందన లభించిందని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సూర్య కళ్యాణ మండపంలో గోకవరం చుట్టు పక్కల సుమారుగా 30 గ్రామాలకు సంబంధించి బంగారు వరలక్ష్మి కానుక - 2 లక్కీ డ్రా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించి, విజేతలను ప్రకటించారు. ఆయా గ్రామాలకు సంబంధించి లక్కీ డ్రాలో 133 మంది విజేతలుగా నిలిచారు. వారికి 7,500 విలువ చేసే ఒక గ్రాము బంగారు వరలక్ష్మి రూపు ను ఉచితంగా అందజేశారు కంబాల శ్రీనివాస రావు మాట్లాడుతూ రంపచోడవరం, కోరుకొండ,శ్రీ రంగపట్నం, గోకవరం, గోకవరం.దేవిపట్నం మండలాలలో గత నెల రోజులు గా పలు గ్రామాలలో ఉన్న ఆలయంలో రిజిస్ట్రేషన్ కార్యక్రమం లో సుమారు 17000 మంది పేర్లు నమోదు చేసుకోగా లక్కీ డ్రా లో 440 మంది విజేతలుగా నిలిచారు. విరందరికి కూడా 7,500 రూాలు విలువ చేసే ఒక గ్రాము బంగారు వరలక్ష్మి రూపును ఉచితంగా అందజేసామన్నారు . మహిళా భక్తుల్లో హైందవ చైతన్యాన్ని తీసుకురావాలనే సంకల్పంతో ఈ బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమన్ని రూపకల్పన చేయడం జరిగిందనన్నారు. ఈ లక్కీ డ్రా లో క్రిస్టియన్, ముస్లింలు పాల్గొవడం తో వారికీ నేరుగా బంగారు రూపు అందజేసినట్లు తెలిపారు. మొదటి విడతగా రంపచోడవరం లో నిర్వహించిన లక్కీ డ్రాలో ప్రేమ వల్లి అనే క్రిస్టియన్ మహిళకు ఒక గ్రాము బంగారం వరలక్ష్మి రూపు దక్కిందన్నారు . అలాగే నిన్న గోకవరం గ్రామానికి సంబంధించి నిర్వహించిన లక్కీ డ్రా లో ఇద్దరు ముస్లిం మహిళలకు షేక్ నాగూర్ బీబీ, షేక్ కుదన్ బీబీ లకు మతాలకు అతీతంగా వారికి ప్రత్యేకంగా బంగారం వరలక్ష్మి రూపు ను అందజేశామని తెలిపారు. తాను ఏ మంతానికి, కులానికి వ్యతిరేకం కాదని, అందరూ నాకు సమానమేనని కులమతాలు తేడా లేకుండా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. మనల్ని ఏవరైనా మోసం చేసిన, ఎన్ని కష్టాలు వచ్చినా మనం నమ్ముకున్న ధర్మాన్ని ఏప్పటికీ విడిచి పెట్టకూడదని, మనం నమ్ముకున్న ధర్మమే మనల్ని కాపాడుతుందని తెలిపారు. భారతదేశంలో హిందువులు చేసే పూజ యజ్ఞ యాగాదులు కాంతి రూపంలో భగవంతుడు మిమ్మల్ని ఆవహించుకొని ఉంటాడని దివ్యత్వాన్ని అందరు తెలుసుకోవాలని, త్రికరణ శుద్ధిక భగవంతుని మనం నమ్మితే అనుకున్నది తప్పుగా జరుగుతుందని అన్నారు. మనం ఎప్పుడు మంచిగానే ఆలోచించాలన్నారు. భగవంతుడు ఒక్కడేనని, అన్ని మతాల వారిని నేను సమానంగానే చూస్తానని తెలిపారు. మన హిందూ శాస్త్రంలో ఎన్నో గొప్ప విషయాలు ఉన్నాయని, మన శాస్త్రీయ, విజ్ఞాన, పుస్తకాలను ఇతర దేశస్థులు దొంగలించి వారు బాగుపడుతున్నారని, మన గొప్పతనాన్ని మనం గ్రహించలేకపోతున్నామని అన్నారు. హిందూవుల పై ఆక్రమాలు ,దాడులు, అన్యాయలు జరిగితే వారికి నేను అండగా ఉంటానని మీరు నా వెనకాల మేము ఉన్నామని నిలబడితే, ఇతర మతాలను గౌరవిస్తూ రాబోయే కాలంలో మన నియోజకవర్గంని అభివృద్ధి పదం లో నా వంతు సహాయ సహకారాలు తో ముందుకు తీసుకుని వెళతానని పేర్కొన్నారు. భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నానని, దర్మ కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, అందరి అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు.హిందూ ధర్మ పరిరక్షణ కోసం,ఎక్కడైనా మహిళలపై అరాచకాలు జరిగితే, వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్ద దాసరి తమ్మన దొర, ఆచంట రాజు, గంద్రేడి సన్యాసి రావు,గండి అచ్చ రావు, ఉంగరాలు ఆది విష్ణు, కొరిపల్లి అప్పల స్వామి, చెల్లా రాజ్య లక్ష్మి రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డా వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా నుకేశ్వర విజయ కళ్యాణ్,మామిడి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలకు సెగ పెడుతున్న మోడీ !



హైదరాబాద్, ఆగస్టు 1 అక్షరం న్యూస్

ప్రాంతీయ పార్టీలకు దేశంలో రాజకీయ మనుగడ జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. బిజెపి ముఖ్యంగా మోడీ ద్వయం ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు గట్టిగా నిలదీయలేక పోతున్నారు. దేంలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ పార్టీలను కేంద్రం కూడా విశ్వాసంలోకి తీసుకోలేక పోతున్నది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి సమస్యపైనా చర్చ చేయకుండా మమ అనిపించడమే ఇందుకు నిదర్శనం. జిఎస్టీపై నిర్మలా సీతారామన్ తలబిరుసుగా సమాధానం ఇచ్చినా రాష్ట్రాల్లో గట్టిగా నిరసనలు తెలపలేక పోయారు. ప్రజల సమస్యలను నిలదీయడంలో ఈ పార్టీలు విఫలం అవుతున్నాయి. ఇకపోతే దారికి తెచ్చుకునే క్రమంలో జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించు కోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించ డం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలి గారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. బెయిల్ దొరక్క పోవడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. జార్ఖ్ సిఎం సోరేన్ ఎలాగో బెయిల్ దక్కించుకుని మళ్లీ పీఠం ఎక్కారు. అయినా వీరికి తాత్కాలిక ఏరట మాత్రమే దక్కింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనయ కూడా బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్ల గొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం అని భావించారు. మొన్నట ఇపార్లమెంట్ ఎన్నికల్లో ఇది కొంత మేర సఫలం అయ్యింది. అందుకే కాంగ్రెస్ ఎక్కువ సీట్లను దక్కించుకోగలిగింది. అదే సమయంలో బిజెపి తన సీట్లను భారీగా కల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందు వల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. రాజకీయంగా మరింతగా బలపడేం దుకు మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశ మవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 10 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. సరికదా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయగలిగారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపితో జతకట్టడం ద్వారా బిజెపి లబ్ది పొందింది. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. తెలంగాణలో మోడీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. అందుకు పాలు రాష్ట్రాల్లో నేతలు ఇడి, సిబిఐ కేసుల్లో జైలుకు వెళ్లారు. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. అయితే ఆయన చట్టపరంగా పోరాడి బెయిల్ తెచ్చుకోగలిగారు. ఇప్పుడు ఆయన ఇక తన పోరాటం బిజెపిపైనే అని ప్రకటించారు. అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజారంజక పాలన సాగిస్తేనే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండలదు.

## గిరిజన నేతలపై కక్షసాధింపులు

### ఇక పోరాటమే శరణ్యమన్న సోరేన్ !



రాంచీ,ఆగస్ట్12( అక్షరం న్యూస్

జైలునుంచి విడుదలయిన సందర్భంగా తన చేతిపై వేసిన జైలు ముద్రను చూపిస్తూ..ఇటీవల జార్ఖండా సిఎం హేమంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీ, దళిత నేతలపై మోడీ ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. ఇక తన పోరాటం దీనికి వ్యతిరేకంగానే సాగుతుందని అన్నారు. దేశంలో దళితులు, గిరిజనులు అధికారానికి దూరంగా ఉండేలా చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. అయితే జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ, తెలిపారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷–తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. నిజానికి కుంభకోణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి, దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. హేమంత్ సోరేన్ చివరకు న్యాయ పోరాటం ద్వారా బెయిల్ తెచ్చుకున్నారు. జగన్, కెసిఆర్‌లతో పోలిస్తే హేమంత్ చేసిన నేరాలు పెద్దవేమీ కాదు. కఇదంతా కేవలం రాజకీయ దుర్బుద్ధితో చేసిందని హేమంత్ తాజాగా ఆరోపించారు. దీనిని రాజకీయంగానే పోరాడుతామని అన్నారు.

## షేక్ హసీనాకు ఆశ్రయం సరైనదే

### కేంద్ర నిర్ణయాన్ని సమర్థించిన శశిథరూర్

న్యూఢిల్లీ,ఆగస్ట్12(: అక్షరం న్యూస్

బంగ్లాదేశ్‌లో హింసాత్మక నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి.. పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడంపై కాంగ్రెస్ సీనియర్, ఎంపీ శశిథరూర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. ‘ మనం షేక్ హసీనాకు సాయం చేయకపోతే అది భారతదేశానికే అవమానం అయ్యేది. స్నేహితుడితో మనం చెడుగా ప్రవర్తిస్తే ఎవరూ మనకు మిత్రులు కావాలని కోరుకోరు. షేక్ హసీనా భారతదేశానికి స్నేహితురాలు. భారత్ ఆమెకు సన్నిహితురాలు. స్నేహితుడు ఇబ్బందుల్లో

ఉన్నాడంటే సాయం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించకూడదు. భారత ప్రభుత్వం చేసిన పనిని నేను ఒక భారతీయుడిగా అభినందిస్తున్నాను. ఆమెకు భద్రత కల్పించి ఇక్కడికి తీసుకురావడానికి, ఇచ్చాక భద్రత కల్పిస్తూ భారత్ సరైన పని చేసింది‘ అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇక పొరుగు దేశంలో అధికార మార్పిడి భారత్‌కు ఏమాత్రం ఆందోళన కలిగించబోదని ఆయన అన్నారు. ఈ మేరకు ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లోని పరిణామాలు భారత్‌తో ఆ దేశ సంబంధాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయని ప్రశ్నించగా.. బంగ్లాదేశ్‌తో భారత్‌కు సహజ సిద్దమైన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు భారత్ తొలి లక్ష్యం అని అన్నారు. ప్రాధాన్యత పరంగా చూస్తే దేశం రెండవ స్థానంలో, ఏ రాజకీయ వ్యక్తి అయినా మూడవ స్థానంలో ఉంటారని చెప్పారు. ‘మనం ఎలప్పుడూ బంగ్లాదేశ్ ప్రజలతో ఉన్నాం. 1971 యుద్ధం సమయంలో వారితోనే ఉన్నాం. బంగ్లాదేశ్ ప్రజలు కష్ట, సుఖాల్లోనూ వారి వెంటే ఉన్నాం. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా భారత్‌తో స్నేహపూర్వకంగానే ఉన్నారు. భారత్ కూడా ఆ సంబంధాన్ని మరింతగా దృఢంగా కొనసాగించింది. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య బంధంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడు‘ అని శశిథరూర్ అభిలాషించారు. ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్‌లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం విషయంలో భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శశిథరూర్ వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా మహమ్మద్ యూనస్ తనకు తెలుసునని, అతను అత్యంత గౌరవనీయమైన వ్యక్తి అని మెచ్చుకున్నారు. జమాతే ఇస్లామీ లేదా పాకిస్తానీ ఐఎస్ఐ కంటే.. అమెరికాకే ఎక్కువ దగ్గరగా ఉన్నారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇక బంగ్లాదేశ్‌లో బలమైన ఉనికి ఉన్న చైనీయులు ఈ పరిణామంతో మరింత విస్తరించడానికి ఒక అవకాశంగా భావించవచ్చునని విశ్లేషించారు. ఇక మధ్యంతర ప్రభుత్వ కూర్పు ఎలాంటి ఆందోళనలు లేవని అన్నారు. దేశం శాంతి, మైనారిటీల రక్షణ కోసం తాత్కాలిక ప్రభుత్వ అధినేత చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## శ్రీ నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు





సికింద్రాబాద్, ఆగస్టు 12 అక్షరం న్యూస్

సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని బి.జె.ఆర్ నగర్ లో ఉన్న శ్రీ గణపతి శ్రీ నల్ల పోచమ్మ ముత్యాలమ్మ ఆలయ బోనాల ఉత్సవాల సందర్భంగా షెడ్యూల్ కులాలకు పరిరక్షణ సంఘం సనత్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు, బి.జె.ఆర్ నగర్ నాయకుడు రాపాక అశోక్, రాపాక సాయిల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ఈ ఆలయానికి రావడం చాలా సంతోషంగా ఉందని భక్తిశ్రద్ధలతో ఐక్యతతో బస్తీ వాసులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హక్కుల పరిరక్షణ సంఘం నగరు ఉపాధ్యక్షుడు కుర్మ మహేందర్, డివిజన్ అధ్యక్షుడు గోవర్ధన్, ఆలయ అధ్యక్షుడు వెంకన్న, కిషన్, తో పాటు బస్తీ నాయకులు కే.శంకర్,వై.శ్రీనివాస్,వై.యాదగిరి,పి.సురేష్,పి.వినయ్,శివ కుమార్,శ్రవణ్ కుమార్,ఓ.రాజు,ఓ.మహంకాళి తదితరులు ఉన్నారు.

## ఫతేనగగర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి...

### దశలవారీగా నిధులు కేటాయిస్తామన్న జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్...



కూకట్‌పల్లి, ఆగస్టు 12 అక్షరం న్యూస్

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో మిగిలిన రోడ్ల కొరకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు సోమవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో గౌతమ్ నగర్ సమీపంలో స్మశానవాటిక లో పెండింగ్ లో ఉన్న పనుల కొరకు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలోని రోడ్ల నిర్మాణానికి భరత్ నగర్ కాలనీ ఎల్ఐజీ, దీన్ దయాల్ నగర్, జవహర్ నగర్ కాలనీ, గౌతమ్ నగర్ ఎయిర్ ఫోర్స్మ అనుకుని ఉన్న రోడ్డు, స్మశాన వాటిక లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. అనంతరం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్లో ఉన్న పనులను దశలవారీగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, నశుఖాన్, భాగ్య, డేవిడ్, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

### చేజారిన నకిరేకల్ మున్సిపాలిటీ

నల్లగొండ,ఆగస్ట్12 అక్షరం న్యూస్

నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పాగ వేసింది. నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా.. వారిలో 16 మంది అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా నిలిచారు. మిగిలిన నలుగురు సభ్యులు ఈ అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నకరేకల్ మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. దీంతో నకిరేకల్ మున్సిపల్ పీఠం హస్తం పార్టీకి దక్కుతుంది. ఎమ్మెల్యే వేముల వీరేశం అవిశ్వాసంలో చక్రం తిప్పాడు. త్వరలోనే నకలిరేకల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్త ఛైర్మన్ ఎన్నిక కానుంది.

# చిత్రోదయం

# రజనీకాంత్‌తో నటించడం అంటే..జ్వరం వచ్చేసింది

**వేట్టయ్యన్ హీరోయిన్ దుషార విజయన్**



సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయ్యన్'లో యువ నటి దుషార విజయన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే సినిమాలో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకోగా డబ్బింగ్ కూడా పూర్తి చేసింది. ఈ అవకాశంపై ఆమె స్పందించింది. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అ షూటింగ్ సమయంలో జరిగిన తన అనుభవాలను పంచుకుంది.

'వేట్టయ్యన్' చిత్రంలో తలైవర్‌తో కలిసి నటించాననే గర్వంతో పాటు భయం ఏర్పడింది. షూటింగ్‌కు ముందు రోజు ఏకంగా జ్వరమే వచ్చింది. ఆయనతో కలిసి నటించే సమయంలో ఒక వైపు జ్వరం, మరోవైపు ముచ్చెమటలు పట్టాయని తెలిపింది. పట్టరాని సంతోషం.. మరోవైపు భయం, ఆందోళన. ఈ రెండింటిని ఏక కాలంలో అనుభవించాను. అలాంటి మానసికస్థితిలో రజనీతో కలిసి నటించాను. ఇది ఒక కలగానే ఉంది. అలాగే, ఫహద్ ఫాజిల్‌తో కలిసి 'వేట్టయ్యన్' కోసం కలిసి చేయడం కూడా గొప్ప అనుభూతిగా ఫీలవుతున్నాను. అందుకే 'రాయన్' తరహాలోనే 'వేట్టయ్యన్' మూవీ కూడా నా కెరీర్‌లో నిలిచిపోతుంది' అని పేర్కొన్నారు. 'బోదై ఏరి బుద్ధి మారి' చిత్రం ద్వారా 2019లో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది నటి దుషారా విజయన్. ఆ తరువాత పా.రంజిత్ దర్శకత్వం వహించిన 'సార్పట్టా పరంబరై' చిత్రంతో నటిగా మంచి పేరు తెచ్చుకోవడంతో అవకాశాలు వరుస కట్టాయి. అలాగే 'నక్షత్రం నగర్గిరదు', 'కళువేత్తి మూర్కన్', 'అనీతి' వంటి చిత్రాల్లో నటించింది ఇటీవలే ధనుష్ హీరోగా వచ్చిన 'రాయన్' చిత్రంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'వేట్టైయాన్' లో, విక్రమ్ 'వీర ధీర శూరన్' చిత్రంలోనూ నటిస్తోంది.

# స్త్రీ-2 అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డు

**స్టార్ హీరోల సినిమాలను మించి అంచనాలు**




రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా అమర్‌కౌశిక్ తెరకెక్కించిన కామెడీ హారర్ చిత్రం 'స్త్రీ 2' . ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. హిందీలో అడ్వాన్స్ బుకింగ్స్‌లో స్టార్ హీరోల సినిమాలను దాటేసింది. తాజాగా 'స్త్రీ 2' సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. బాలీవుడ్‌లో 'ఫైటర్', 'కల్కి 2898 ఏడీ'ల అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను అది దాటేసింది. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలాగే కొనసాగితే.. తొలిరోజు కలెక్షన్లు కూడా ఈ సినిమాలను దాటేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. బాలీవుడ్‌లో ఆగస్టు 15న విడుదల కానున్న చిత్రాలన్నిటి అడ్వాన్స్ బుకింగ్స్ కంటే 'స్త్రీ 2'కే ఎక్కువ రావడం విశేషం. 'స్త్రీ 2' విషయానికొస్తే.. ఒకవైపు భయపెడుతూనే మరోవైపు నవ్వుల్లో ముంచెత్తేవిధంగా తెరకెక్కించారు. 2018లో వచ్చిన 'స్త్రీ' మూవీకి ఇది సీక్వెల్. ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకురానుంది.

# నిర్మాత నీహారికకు మహేశ్‌బాబు అభినందనలు




**త్వరలోనే కమిటీ కుర్రోళ్లు సినిమా చూస్తానని హామీ**

ఇటీవల థియేటర్లలో విడుదలై మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'మౌత్ టాక్ బాగా వస్తుండడంతో బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. మంచి ఫ్యామిలీ స్టోరీతో కుటుంబ ప్రేక్షకులను, యవతను బాగా ఆకట్టుకున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుని వీలేజ్ హ్యాపీడేస్ అనే పేరును సంపాదించుకోవడం విశేషం. మెగా డాటర్ నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ చిత్రం రూపొందగా యదు వంశీ దర్శకత్వం చేశారు. విడుదలైన ప్రతి చోటా సినిమాకు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల అప్రిషియేషన్స్ కూడా అందుకుంటోంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర యూనిట్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు. 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు సంబంధించి మంచి విషయాలు విన్నాను. తొలి చిత్రంతో నిర్మాతగా సక్సెస్‌గా సాధించిన నిహారిక కొణిదెలకు అభినందనలు. సినిమాలో సక్సెస్‌లో భాగమైన చిత్ర యూనిట్‌కు అభినందనలు. సినిమాను త్వరలోనే చూస్తాను' అంటూ మహేష్ తెలియజేశారు.కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ..రానున్న రోజుల్లో కలెక్షన్స్ మరింత పెరుగుతాయని ట్రేడ్ వర్గాలంటున్నాయి.

# అలీభాయ్‌గా ప్రకాశ్ రాజ్ లాస్ట్ ఛాయిస్



ఆలస్యమైనా కొందరి కోసం కొన్ని పాత్రలు రాసి పెట్టి ఉంటాయి. అందులో ఎవరు నటించాలని ప్రయత్నించినా చివరకు చేరాల్సిన వారికే చేరతాయి. అలాంటి పాత్రే 'అలీభాయ్'. మహేశ్‌బాబు కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ మూవీ 'పోకిరి'. ఈ సినిమాలో మహేశ్‌బాబు పాత్రకు ఎంత క్రేజ్ వచ్చిందో అలీభాయ్ పాత్రకు కూడా అంతే క్రేజ్ వచ్చింది. కనిపించేది కొద్దిసేపే అయినా ఆ పాత్ర ఉన్నంతసేపు స్క్రీన్ దడదడలాడిపోతుంది.తొలుత ఈ పాత్ర కోసం వేరే నటులను అనుకున్నారట దర్శకుడు పూరి జగన్నాథ్. నటీనటుల ఎంపిక జరుగుతున్న సమయంలో ప్రకాశ్‌రాజ్‌ను పిలిచి ఆషిశ్ విద్యార్థి చేసిన ఎస్సై పశుపతి పాత్ర ఇస్తానని చెప్పారట పూరి. అయితే, తనకు ఆ పాత్ర సెట్ కాదని సున్నితంగా తిరస్కరించారట. ఆ వెంటనే షాయాజీ షిండే చేసిన డీసీపీ సయ్యద్ పాత్ర ఆఫర్ చేసినా వద్దని చెప్పారట. మాటల సందర్భంలో 'వేరే ఊరి నుంచి వస్తాడు కదా! వాడెవడు' అని ప్రకాశ్‌రాజ్ అడిగితే 'అలీభాయ్.. అది కేవలం ఏడు రోజుల వేషం అంతే. అది నీకెందుకు' అని పూరి ప్రశ్నించారు. దీంతో 'హీరో ÷-లకైమాక్స్‌లో ఎవరితో ÷ట్ చేస్తాడు చెప్పు' అని ప్రకాశ్‌రాజ్ తిరిగి ప్రశ్నించడంతో ఆలోచనలో పడ్డ పూరి, చివరకు అలీభాయ్ పాత్రకు తీసుకున్నారు.ముమైత్‌ఖాన్ పాట జరుగుతున్న సమయంలో ప్రకాశ్‌రాజ్ సెట్‌లోకి అడుగుపెట్టారు. ఐదు రోజులు షూటింగ్ అయిన తర్వాత సడెన్‌గా పూరి జగన్నాథ్‌కు మరో ఆలోచన వచ్చింది. వెంటనే మరో ఎ÷-లోర్‌లో సెట్ వేయించి ప్రకాశ్‌రాజ్ పాత్ర కోసం కొత్త సన్నివేశాలను అప్పటికప్పుడు రాసుకొని, దాని నిడివి పెంచారు. 'గిల్లితే గిల్లించుకోవాలి' అంటూ ప్రకాశ్‌రాజ్ చెప్పే డైలాగ్‌లు, ÷-లకైమాక్స్‌లో మహేశ్ కొడితే అలీభాయ్ చెవులు కొద్దిసేపు పనిచేయకపోవడం వంటి సన్నివేశాలు బాగా పేలాయి.





# మళయాళ బ్యూటీల నటపథం

**పాత్ర చిన్నదైనా నటనకు సై**

మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువురు యువ హీరోయిన్లు తమిళ చిత్రాల్లో నటించేందుకు ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. హీరో, దర్శకుడు, నిర్మాత, నిర్మాణ సంస్థ, ఆ సినిమాలో నటించే సహ నటీనటులు ఎవరు? ఇలా ఏ ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, స్టోరీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఆ పాత్ర చిన్నదా? పెద్దదా? అనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు.

ఈ విషయంలో నిఖిలా విమల్ , అన్నా బెన్, రజీషా విజయన్, పార్వతి తిరువోతులను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'వాళై' (÷ఎజీజీళిరజీతి) చిత్రంలో నటించిన నిఖిల, 'కొట్టుకాలి' మూవీలో నటించిన అన్నా బెన్ , తంగలాన్ సినిమాతో పార్వతి అచ్చం గ్రామీణ మహిళలుగా మారి తమ నటనతో ప్రాణం పోస్తున్నారు. ఈ సినిమాలు విడుదలైన తర్వాత ఈ ముగ్గురు యువ హీరోయిన్లు తమ పాత్రల్లో జీవించారంటూ ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తారని ఆయా చిత్ర యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

సాధారణంగా తమిళ చిత్రపరిశ్రమలో ఇతర భాషలకు చెందిన హీరోయిన్లు ఆధిపత్యం చెలాయిస్తుంటారు. కోలీవుడ్ దర్శకులు సైతం అందానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నటీనటుల ప్రతిభకు పెద్దపీట వేసి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు. ఆ కోవలోనే మాలీవుడ్‌కు చెందిన యువ కథానాయికలకు దర్శకులు అవకాశాలు ఇస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. అలా వచ్చిన అవకాశాన్ని కూడా ఈ యువ హీరోయిన్లు సద్వినియోగం చేసుకుంటూ సినీ రంగంలో స్థిరపడిపోతున్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట-జీ.ఎం లు



**ఆగష్టు 12, అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ఎప్పుడూ వెనుకాడదని ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఏ.పి. ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జి.ఎం. కార్యాలయం నందు నూతన టేబుల్స్, కుర్చీలతో ఆధునీకరించిన క్యాంటీన్ ను ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇతర ప్రభుత్వ రంగ సంస్థ చేయని విధంగా సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని దానిలో భాగంగా జి.యం. కార్యాలయ ఉద్యోగుల కోసం క్యాంటీన్ ను ఆధునీకరించామని, కావున ఉద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకుంటూ, సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరు కావాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటూ జీ.ఎం జి.రఘుపతి,అధికారులు కె.చంద్రశేఖర్, ముప్పిడి రవీందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కోల శ్రీనివాస్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రజకసంఘం అధ్యక్షులుగా నిట్టురి రాజేశం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 12, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ రజకసంఘం అధ్యక్షులుగా నిట్టూరి రాజేశం నియామక సంధర్భంగా బిజెపి నాయకులు కూకట్ల నాగరాజు శాలువా తో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భముగా రజక సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మాజీ రజక సంఘం అధ్యక్షులుగా పనిచేసిన నిట్టూరీ మైసయ్యను కూడ అభినందించారు. ఈ కార్యక్రమములో రజకసంఘం మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్, సుల్తానాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిట్టూరి ఆనంద్, రజకసంఘం కమిటీ సభ్యులు తోటపల్లి సంతోష్, నిట్టూరి శ్రీనివాస్, నిట్టూరి గణేష్, నిట్టూరీ దీపక్, భూత్కురి శంకర్, నాయకులు లెక్కల గంగాధర్, చిట్టవేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు శాఖ- రైతుపొలం బాట



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ , ఆగస్టు 12:** రఘునాథపల్లి మండల కేంద్రంలో సోమవారం విద్యుత్తు శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమ%శీ%నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్తు వాడకం, విద్యుత్తు సమస్యలపై విద్యుత్తు శాఖ అధికారులు రైతులతో చర్చించార . ఈ సందర్భంగా ట్రాన్స్కో ఎడిఈ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్తు తీగలు కిందికి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, విద్యుత్తును ఆదా చేసేందుకు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, మోటారుకు వెళ్లే సర్వీసు వైరు అతుకులు లేకుండా చూసుకోవాలని, స్టార్టర్ బాక్స్లు తడి చేతులతో ముట్టుకోవద్దని, డీటీఆర్, హెబ్రీ ఫ్యూజ్లను రైతు లు మార్చుకోకుండా విద్యుత్తు శాఖ సిబ్బందికి ఫిర్యాదు చేయాలని రైతులకు వివరించడంతో పాటు వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఇ రాహుల్, ఫోర్మెన్ వీరాంజనేయులు, లైన్ ఇన్స్పెక్టర్ స్వామి, వెంకట రెడ్డి, జగదీశ్వర్, రైతులు యాదగిరి, సుమన్ రెడ్డి, చంద్రయ్య, వీరమల్లయ్య, నాగరాజు, శంకరయ్య, నాగేష్, రాజు, రవిచందర్ తదిత రులు పాల్గొన్నారు

## ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**కోహెడ/సిద్దిపేట,ఆగస్టు 12 (అక్షరం న్యూస్):** ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కోహెడ మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చెట్యాల శేఖర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం చెట్యాల శేఖర్ మాట్లాడుతూ దేశంలో పుట్టిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ చదువుతూ పోరాడు చదువుకోరాడు అనే నినాదంతో అప్పటినుండి ఇప్పటివరకు విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న దమ్మున్న ఏకైక విద్యార్థి సంఘం ఏదైనా ఉంది అంటే ఏఎస్ఎఫ్ మాత్రమే ఆయన అన్నారు అదేవిధంగా నేడు కేంద్రాల రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని అంధకారం వైపు నడిపిస్తున్నారు హాస్టల్లో పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వారు పట్టించుకోవడం లేదు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇంకా విడుదల చేయలేదు ఇలాగే కొనసాగితే విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బోనగిరి శంకర్ మరియు అజయ్ మారుతి శివ వరుణ్ తదితరులు పాల్గొన్నారు

## ఓసిపి 5 లో నూతన జి.ఎం లలిత్ కుమార్ కు సన్మానం



**జ్యోతి నగర్ ఆగష్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా కు ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ సోమవారం ఓసిపి 5 సందర్శన కోసం వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రాజెక్టు నాయకులు జనరల్ మేనేజర్ కు స్వాగతం పలుకుతూ శాలువా కప్పి, పూల బోకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఓసిపి 5 లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని జి.ఎం.కు నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఓసిపి 5 ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు బోగ సతీష్ బాబు, ఎడవెల్లి రాజిరెడ్డి, చందా తిరుపతిమల్లం తిరుపతి, సేఫ్టీ, మైన్స్ కమిటీ సభ్యులు పాపన్న పర్శ రాములు, భక్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి





**- నిర్లక్ష్యానికి గురైన హరిత హెటల్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేవరకు విశ్రమించను**

**- కిన్నెరసాని నుంచి మణుగూరు వరకు టైగర్ రెస్క్యూ కారిడార్ ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే :కూనంనేని**

**- ప్రభుత్వ సహకారంతో కిన్నెరసానిని జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం**

**- రాష్ట్ర మంత్రులతో కలిసి కిన్నెరసాని ప్రజెక్టు, హరిత హెటల్ను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.12/ అక్షరం న్యూస్ :** భద్రాచలం పుణ్యక్షేత్రం, కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని సందర్శించేందుకు రాష్ట్ర నలుమూలలనుంచి వచ్చే వారికి, జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో ప్రభుత్వ ఆధ్వర్యంలో బడ్జెట్ హెటల్ (హరిత హెటల్) నిర్మించాలన్న నా ఆలోచనే ఇల్లందు క్రాస్ రోడ్డులో సిద్దమవుతున్న బడ్జెట్ హెటల్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాం రెడ్డితో కలిసి సోమవారం పాల్వంచ కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని, ఇల్లందు క్రాస్ రోడ్డులోని బడ్జెట్ హెటలును సోమావారం అయన సందర్శించారు. ఎమ్మెల్యేగా అప్పటి పర్యాటకశాఖామంత్రితో సంప్రదింపులు జరిపిన ప్రతిపాదించిన ఫలితంగా గత యుపిఎ ప్రభుత్వ బడ్జెట్ హెటల్ ను మంజూరు చేసిందని, మంజూరైన బడ్జెట్ హెటల్ తాజా మాజీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు అందుబాటులోకి రాలేదని, కోట్లాది రూపాయలు వెచ్చించిన నిర్మాణాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు.

తాను మంజూరు చేయించిన హెటల్ ను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వంపై వత్తిడి చేసిన ఫలితంగా ఇటీవల మంజూరైన రూ.5 కోట్లతో పనులు జరుగుతున్నాయని, పనుల పరిపూర్తికి మరిన్ని నిధులు కేటాయించాలని రాష్ట్ర పర్యాటక మంత్రిని కోరినట్లు తెలిపారు. అదేవిదంగా కిన్నెరసాని అద్దాల మేడవరకు అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రాజెక్టుకు రిటైనింగ్ వాల్, 500 ఎకరాల్లో జూలాజికల్ పార్కు, నదిపై సస్పెన్షన్ వంతెన, ఐలాండును ఆహ్లాదంగా కేంద్రంగా తీర్చిదిద్దాలని, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ, కిన్నెరసాని నుంచి మణుగూరు వరకు టైగర్ రెస్క్యూ కారిడార్ ఏర్పాటు చేయాలని తదితర ప్రతిపాదనలను పర్యాటక శాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావుతోపాటు ఇతర మంత్రుల ముందు ఉంచినట్లు తెలిపారు. తన ప్రతిపాదలపై సానుకూల స్పందన లభించినట్లు తెలిపారు.

కిన్నెరసాని ప్రాజెక్టులు జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేవరకు, అదేవిధంగా హరిత హెటలును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేవరకు విశ్రమించబోనని, రాష్ట్ర పెద్దలను నిద్రపోనివ్వనని స్పష్టం చేశారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పాల్వంచ మండల, పట్టణ కార్యదర్శులు వి పూర్ణచందర్ రావు, ఏ సాయిబాబు తదితరులు వున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం...

**- ఏఎస్ఐ సుధాకర్**



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 12(అక్షరం న్యూస్):** స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో. సోమవారం డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేసిన ఉపాధ్యాయులు,విద్యార్థులు ఓదెల మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల. తో కలిసి డ్రగ్స్ రహిత సమాజం కోసం తమ వంతు పాత్ర వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ విక్షిత్ భారత్ కా మంత్ర, భారత్ హెూ నషే సే స్వతంత్ర" అనే అంశంపై "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏ దేశానికైనా యువత శక్తి అని సమాజం మరియు దేశ అభివృద్ధిలో యువత యొక్క శక్తి ముఖ్యమైన సహకారమని డ్రగ్స్ ఫ్రీ ఇండియా గరిష్ట సంఖ్యలో యువత చర్మం చాలా ముఖ్యం దేశం యొక్క సవాళ్లను స్వీకరిస్తూ మనం నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యంగా ఉండి సమాజం కుటుంబం స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా డ్రగ్స్ రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నామని కాబట్టి మనమందరం కలిసి మన గ్రామమే కాకుండా మండల జిల్లా రహితంగా డ్రగ్స్ రైతంగం మార్చేందుకు గట్టి నిర్ణయం తీసుకుందాం అని నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేర నేను చేయగలిగిందంట చేస్తానని ప్రతిజ్ఞ చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు పాఠశాలలోని విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జావిద్ ఉపాధ్యాయులు, ఏఎస్ఐ సుధాకర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 12:** జనగామ జిల్లాకు సర్వాయి సర్దార్ పాపన్న పేరును నామకరణం చేయాలనిఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలోగీతన్నల చైతన్య యాత్ర. మండల కేంద్రంలో సంఘం కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బుర్ర లక్ష్మీనారాయణ కుర్ర రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, హాజరై మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నమన్నారు .

హైద్రాజ్ మామ్లాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం, నౌకర్ నామా లాంటి చట్టాలను రద్దు చేయించడం. ఎక్స్ గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, పెన్షన్ తదితర హక్కులు సాధించిన చరిత్ర కల్లు గీత కార్మిక సంఘానిది. దానికి నాయకత్వం వహించిన బొమ్మగాని ధర్మబిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య, వర్దెల్లి బుచ్చి రాములు, పెరుమాళ్ళ జగన్నాథం, బొలగాని పుల్లయ్య ఘనగాని గౌరయ్య దూడల నరసయ్య అంబటి సత్యనారాయణ లాంటి ఎందరో అమరవీరులు ఉన్నారు. వారిని స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాలను తెలుపుతున్నాం . మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా విన్నవిస్తామ ని తెలిపారు

వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. సేఫ్టి మోకులు వృత్తి చేసేవారందరికి ఉచితంగా ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి కోరారు,వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింప జేయాలి బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలి. కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా అందించాలని ఆయన డిమాండ్ చేశారు, కార్పోరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించాలి. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని, గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్ ,గైని శ్రీనివాస్, బాల్నే రాజయ్య, కే జీ కే ఏ స్ మండల నాయకులు మల్కాపురం శ్రీకాంత్, పగిడిపల్లి రాజు,కుర్ర పరుషరములు వంగ రవి ఇల్లందుల బిక్షపతి, దొమ్మాట యాకయ్య, పగిడిపల్లి రాజు, పగిడిపల్లి కృష్ణ, గొట్టుపర్తి మల్లేష్, పెద్దగొని మల్లికార్జున్ నాయకులు రంగు నరసయ్య, మొగలగాని భాస్కర్, తాళ్లపల్లి భాస్కర్, కుర్ర ఆంజనేయులు, నూనె ముంతల ఆంజనేయులు, బాల్నే గట్టుమల్లయ్య ,బైరగోని రాజు, కుర్ర సత్తయ్య, రాగుల కొమురయ్య, పెద్ద గోని రాజు, గోపగోని నారాయణ కన్న వెంకటేశ్వర్లు, కుర్ర సత్తయ్య, గోపగాని రవి ,చెరుకు వెంకటస్వామి, చెరుకు కృష్ణమూర్తి, రంగు భాస్కర్, బత్తిని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులకు స్వాగతం పలికిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.12/ అక్షరం న్యూస్:** పాల్వంచ మండలం పరిధిలోని పర్యాటక కేంద్రం కిన్నెరసాని సందర్శనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విధ్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర టూరిజం, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మట్టా రాగమయి లను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు. కిన్నెరసాని బోట్ హౌస్ వద్ద అతిధులను కొత్వాల శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చింతా నాగరాజు, పులి సత్యనారాయణ, వై. వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, ఒలపల్లి రాంబాబు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరు

**-మేనేజర్ ఎల్ గాంధీ నాయక్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 12 అక్షరం న్యూస్:** ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి. లో డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని సెంటినరీ కాలనీ(రత్నాపూర్) బ్యాంకు మేనేజర్ ఎల్ గాంధీ నాయక్ కోరారు. మేనేజర్ గాంధీ సోమవారం బ్యాంక్ నూతన వడ్డీ వివరాలను వెల్లడించారు.కెడిసిసి బ్యాంకు లో డిపాజిట్ చెయ్యండి...ఇతర బ్యాంకుల కంటే అత్యధికంగా వడ్డీ పొందండి అని ఆయన కోరారు. 7.82 శాతం డిపాజిట్లపై వడ్డీ చెల్లిస్తామని, సీనియర్ సిటిజన్లకు 8.35% వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. రూ.5లక్షల డిపాజిట్ వరకు ఇన్సూరెన్స్ భద్రతా కలదని తెలిపారు. బంగారు ఆభరణంల హామీపై రుణములు ఇవ్వబడునని తెలిపారు. ప్రతి గ్రాముకు రూ.4,900 ల చొప్పున గరిష్టంగా రూ.20 లక్షల వరకు కేవలం 15 నిమిషాలలో ఒక్క సంవత్సరం కాలపరిమితి రుణము/ఓవర్ డ్రాఫ్ట్ మంజూరు చేయబడునున్నారు. ఈ బ్యాంకులో సేవింగ్ ఖాతా, కరెంటు ఖాతా తెరిచి,పలు ప్రయోజనాలు పొందవచ్చునని అన్నారు. నగదు డిపాజిట్ లపై ఎలాంటి హ్యాండ్లింగ్ చార్జెస్ విధించబడవని, ఉచిత అకౌంట్ స్టేట్మెంట్ సదుపాయం కలదని తెలిపారు. ఈ బ్యాంకులో లాకర్ సౌకర్యము కలదని తెలిపారు. ఈ బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్. సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో బ్యాంకు పూర్తి సౌకర్యాలు అందించడంలో ముందుంది అన్నారు. వినియోగదారులు బ్యాంకు సమయంలో ఈ సెల్ నెంబర్: 9121014924 కు ఫోన్ చేస్తే మరిన్ని వివరాలు అందించబడతాయి అన్నారు.

## మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ



**జ్యోతి నగర్ ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అందరం కలిసి పెదపల్లి జిల్లాను తద్వారా దేశాన్ని మాదక ద్రవ్యాల రహిత%శీ%గా తీర్చిదిద్దడానికి దృఢ నిర్ణయం తీసుకు%శీ%టామని రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో "నశా ముక్త్ భారత్ అభియాన్ " ఆరంబించి ఐదు సంవత్సరాలవుతున్న సంధర్భంగా " వికసిత్ భారత్ కా మంత్ర – భారత్ హెు నశా సే స్వతంత్ర" థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది . ఈ నేపధ్య%శీ% లో జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలి

**- ఎస్పీ రోహిత్ రాజు**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.12/ అక్షరం న్యూస్:** గ్రీవెన్స్ కు వచ్చే సమస్యల ను సంబంధిత అధికారులు త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 07 గురు భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు. ఇందులో నలుగురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ కి తెలియజేసారు. ఒక భాధితురాలు తనను, తన పిల్లలను గత మూడు సంవత్సరాలుగా తన భర్త పట్టించుకోవడం లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు. మరో ఇద్దరు భాధితులు ఇటీవల తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ ఏడుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.12/ అక్షరం న్యూస్:** చింతూరు నుండి నిషేధిత గంజాయి ని దిగుమతి చేసుకుని కొత్తగూడెంలోని నిర్మానుష్య ప్రాంతాల్లో యువతకు గంజాయి అమ్ముతున్నట్లు గుర్తించిన వ్యక్తి ని కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద ద్విచక్ర వాహనంపై నిషేధిత గంజాయిని తరలిస్తున్న మోహనకృష్ణ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. గంజాయి సేవించే వారిపైనా కేసులు నమోదు చేసిట్లు డిఎస్పీ వివరాలు వెల్లడించారు.

## శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో భక్తుల శ్రావణ మాస పూజలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 12 :** మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాసం రెండవ సోమవారం భక్తులతో కిటకిటలాడింది, శ్రావణమాసం పురస్కరించుకొని మహిళలు భక్తులు తెల్లవారుజామున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు అర్చన. నైవేద్యాలు సమర్పించారు ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తులు కుటుంబ సభ్యులతో తరలిరావడంతో ఆలయం లో సందడే సందడి నెలకొంది శివుడికి ఇష్టమైన రోజు సోమవారం కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు,లాగిశెట్టి లింగయ్య,ఆకుల జ్యోతి, కొన్నె రమ, గందే మంజుల,జానకి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసిన జిల్లా రైతు రక్షణ కమిటీ...



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్ట్, 12( అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసిన తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరపున జిల్లా కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ రెండు విడుదల వచ్చిన కొంతమంది రైతులు లబ్ధి పొందలేదు మూడవ విడుదల జిల్లాలో రైతు కుటుంబాలు అందరికీ రెండు లక్షల వరకు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వచ్చేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ జిల్లా కోశాధికారి అంతం గారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిని చూడటం ఖాయం..





**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యలు..**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 12 (అక్షరంన్యూస్):** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఏడాది కాలంలోనే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిని చూస్తారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి, ఖమ్మం నగరంలోని ఖిల్లాని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తామన్నారు. తెలంగాణ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించి ప్రపంచ పటంలో స్థానం కల్పిస్తామన్నారు. ఏ జిల్లాకు వెళితే ఆ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యే లను తీసుకొని పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం కల్పించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి నిర్ణయించడం అభినందనీయమని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటికే వారు మహబూబ్ నగర్ జిల్లాలో కార్యక్రమం పూర్తిచేసుకుని ఖమ్మం జిల్లాలో ప్రారంభించారని వివరించారు. నెలకు ఒకసారి మంత్రులు ఎమ్మెల్యేలు ఆయా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కుటుంబాలతో సహా బస చేయాలని మంత్రి నిర్ణయించడం మంచి విషయమని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కిన్నెరసాని నుంచి భద్రాచలం వరకు అడవులు ఎకో టూరిజానికి అనువుగా ఉన్నాయని తెలిపారు. నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం మొదలు జమలాపురం మీదుగా భద్రాచలంలోని సీతారాముల ఆలయం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఖిల్లాకు రోప్ వే కావాలన్న డిమాండ్ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉందని తెలిపారు. రోప్ వే నిర్మాణానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుమతులు ఇస్తూ వెంటనే సంతకాలు చేశారని, త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి, కొద్ది నెలల్లోనే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు నేలకొండపల్లి బౌద్ధ ఆరామాల వద్దకు జపాన్ లాంటి దేశాల నుంచి బుద్ధిష్టులను ఆహ్వానించాలన్నారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వచ్చి స్థానికంగా ఆదాయం పెరిగి యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ కు కేంద్రమని, ఆ ఉద్యోగులు నెలకు ఒకసారి సెలవు దొరికితే





ప్రశాంతంగా గడిపేందుకు అడవుల్లో ట్రిక్కింగ్, వాకింగ్ ట్రాక్, రిసార్ట్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. వారానికి లేదా నెలకు ఒకసారి ఆటవిడుపు కోసం ఈ పర్యాటక ప్రాంతాలు ఉపయోగపడతాయన్నారు. ఆటవిడుపుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తే పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం ఖిల్లాకి 1000 సంవత్సరాల చరిత్ర ఉందని, మహా చారిత్రక కట్టడమని అన్నారు. ఆనాడు ఎలా నిర్మాణం చేశారు, ఎలా చేశారో చరిత్రను మననం చేసుకొని గుర్తుంచుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి భక్తరామదాసు, బౌద్ధస్తూపం లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేశానన్నారు. రోప్ వే వేస్తే తప్ప, ఖిల్లాలో విహారానికి అవకాశం లేదన్నారు. మంచి కన్సల్టెన్సీ ద్వారా దీనికి రూపకల్పన చేయాలన్నారు. ఖిల్లా అభివృద్ధి కి ప్రతిరూపమని ఆయన తెలిపారు. భద్రాద్రి కి రైల్వే లైన్ కనెక్టివిటి వస్తున్నట్లు, నేషనల్ హైవే, విమాన సేవలు రావాలని ఆయన అన్నారు. హైదరాబాద్ నుండి ఖమ్మం కు రాకుండా ఓఆర్ఆర్ ద్వారా నేరుగా భద్రాచలం వెళ్లుటకు మార్గం సుగమం అవుతుందని ఆయన తెలిపారు. గోదావరిలో పాపికొండలు తదితర విహార యాత్రలకు ప్యాకేజీలు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, యావత్ రాష్ట్రంలో టూరిజం కొత్తపుంతలు తొక్కనుందని తెలిపారు. అంతర్జాతీయ పర్యాటకులను రప్పించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. టూరిజం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి, రాష్ట్ర ఆదాయం పెరగడంతో పేద ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచంలో తక్కువ జనాభా, వనరులు లేకున్నా ఎన్నో దేశాలు టూరిజంలోపెరుగాంచాయన్నారు. మన రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నట్లు, టూరిజం కి పెద్దపీట వేసి, అభివృద్ధికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఖిల్లాపై ఒక కి.మీ. మేర సుమారు 30 కోట్ల రూపాయలతో రోప్ వే నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. నిష్ణాతులు, సాంకేతిక నిపుణులు రప్పించి వీలయినంత త్వరలో నిర్మాణం చేపడతామన్నారు. జిల్లాలో 2200 సంవత్సరాల పూర్వంవి, ఆసియా ఖండంలోనే అతిపెద్ద బౌద్ధస్తూపం, భక్త రామదాసు ధ్యానమందిరం, పాలేరు, వైరా రిజర్వాయర్లు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రారంభం చేసుకొని, పూర్తికాని వాటిని పూర్తి చేస్తామని, ప్రారంభించని వాటిని ప్రారంభిస్తామని అన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని, వివిధ మార్గాలుగా ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు. వసతులు, వనరుల కల్పన చేయాలని, ఉద్యోగ, విద్యార్థులతో ఒక వారం ఒక వారం కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఇకో టూరిజం, టెంపుల్ టూరిజం పెద్ద ఎత్తున చేపట్టి, జిల్లాను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టూరిజం అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేష్ రెడ్డి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, టూరిజం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వెల్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఆగస్టు 12:** గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని వెల్డి గ్రామస్థులు సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన స్వగృహంలో కలిసి కోరారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామానికి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, రాసమల్ల యాదగిరి. బత్తిని మల్లేస్, లావణ్య, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ కడియం కావ్యను మండలంలోని వెల్డి గ్రామానికి చెదిన కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిసి గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బత్తిని మల్లేష్, రాసమల్ల యాదగిరి, శ్రీనివాస రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎంపీ కడియం కావ్యను కలిసిన వెల్డి కాంగ్రెస్ నాయకులు

# మరణంలోనూ.. అమ్మ మహోపకారం..!

**- నేత్రదానంతో ఇద్దరికి కంటి వెలుగులు**
**- ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు**
**- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**

**జ్యోతి నగర్ ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తల్లి మరణించిన విషాదంలో కూడా... ఆమె కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం మృతురాలి నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖని జీఎం కాలనీకి చెందిన మల్లుబాయ్ అలియాస్ శకుంతల(61) కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆదివారం రాత్రి మృతి చెందారు. దుఃఖంలో ఉన్న భర్త రామకృష్ణ అలియాస్ పాపయ్య, కొడుకులు ప్రేమ్ సాగర్, విద్యాసాగర్, ఉదయ్ సాగర్, కూతుళ్లు రమ్య-రవీందర్, మానస-కుమారస్వామి మృతురాలి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను, ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ సతీశ్ కుమార్ సేకరించి హైదరాబాద్ తరలించారు. కార్యక్రమంలో మామిడి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షురాలు వెల్ది కవిత ఆనంతరాములు, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, తాడబోయిన రాములు అభినందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పూదరి కుమార్, పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ తదితరులు సంతాపం తెలిపారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609